

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 214

విజయవాడ, గురువారం 7-11-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు



అమెరికా అధ్యక్షపదవి ఎన్నికలలో రిచర్డ్ నిక్సన్ ఆధిక్యత

ఇప్పటివరకు హంఫ్రీపై 76 ఎలక్టొరల్ ఓట్ల మెజారిటీ: పెక్కు రాష్ట్రాలలో ఘార్తి బలం

ఉభయసభలలోను డెమొక్రాట్ల కేపూర్తిమెజారిటీ

వాషింగ్టన్, నవంబర్ 6: అమెరికా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ రిచర్డ్ నిక్సన్ గెలుచుకోగల సూచనలు కానవస్తున్నవి.

అమెరికాలోని 50 రాష్ట్రాలలోను కీలకమైనవిగా భావింపబడుతున్న కాలిఫోర్నియా, ఒహాయో, ఇలినాయిస్ రాష్ట్రాలలో శ్రీ నిక్సన్ మెజారిటీ పాప్యులర్ ఓట్లు సంపాదించుకున్నారు. అధ్యక్షుడుగా ఎన్నికకావడానికి అవసరమైన 270 ఎలక్టొరల్ ఓట్లను మించి 17 ఓట్లు అధికంగా సంపాదించుకున్నారని అమెరికా బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలు ప్రకటించాయి.

అమెరికన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ఒక ప్రకటన చేస్తూ, తన కంప్యూటర్ లెక్కల ప్రకారం నిక్సన్ విజయం తథ్యమని పేర్కొన్నది.

నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌వారు కూడా నిక్సన్ విజయం ఖాయమన్నట్లుగా కనిపిస్తున్నదని ప్రకటించారు. అయితే డెమొక్రాటిక్ పార్టీ ప్రతినిధులు మాత్రం నిక్సన్ విజయ సూచనలను అంగీకరించడం లేదు. కీలకమైన కాలిఫోర్నియా, ఒహాయో, ఇలినాయిస్ రాష్ట్రాల ఫలితాల మీద వారు ఆశతో వున్నారు.

కాలిఫోర్నియా, ఒహాయో రాష్ట్రాలు నిక్సన్ వైపు మొగ్గడం డెమొక్రాటిక్ పార్టికి నిరాశ కలిగించింది. శ్రీ నిక్సన్ విజయం తథ్యమని భావించడానికి అవకాశం కలిగించింది.

కాలిఫోర్నియా రాష్ట్రంలో మొత్తం ఎలక్టొరల్ వోట్లు 40. ఇంత హెచ్చు వోట్లు వున్న రాష్ట్రాలలో ఇది రెండవది. ఎక్కువ వోట్లు గల రాష్ట్రాలు దేశంలో మూడు మాత్రమే వున్నవి.

1960 అధ్యక్షుని ఎన్నికలో శ్రీ నిక్సన్ వోటమికి దారితీసిన, కెంటకీ, వెర్మాంట్ రాష్ట్రాలు ఇప్పుడు నిక్సన్ వైపు మొగ్గు చూపాయి.

26 ఎలక్టొరల్ వోట్లు వున్న ఒహాయో రాష్ట్రం నిక్సన్ వైపు మొగ్గింది. అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికి అవసరమైన 270 వోట్లలోను ఇక తొమ్మిది మాత్రమే తరువాయి అనిపించింది.

26 ఎలక్టొరల్ వోట్లు వున్న ఇలినాయిస్ రాష్ట్రం కూడా నిక్సన్‌కు అనుకూలంగా వున్నదని ఎ. బి. సి. ప్రకటించింది. ఈ వోట్లు కూడా కలిపినప్పుడు శ్రీ నిక్సన్ గెలుచుకున్న ఎలక్టొరల్ వోట్లు 287 కాగలవు. అంటే అధ్యక్ష పదవికి అవసరమైన దానికంటే 17 వోట్లు మెజారిటీ అన్నమాట.

అమెరికాలో నేటి ఉదయం 8—30 గంటలకు ఎన్నికల ఫలితాల వివరాలు ఇలా వున్నాయి.

శ్రీ నిక్సన్‌కు ఎలక్టొరల్ వోట్లు: 261 శ్రీ హంఫ్రీకి 182. శ్రీ వాలెస్‌కు 45.

పాప్యులర్ వోట్లు: నిక్సన్: 28463410 (43 శాతం), హంఫ్రీ: 28186590 (43 శాతం), వాలెస్: 8941585 (14 శాతం).

ఇదిలా వుండగా అమెరికన్ కాంగ్రెసు ఉభయసభలలోను డెమొక్రాట్లకే మెజారిటీ లభించింది.

అమెరికా అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి 50 రాష్ట్రాలలోని 538 ఎలక్టొరల్ వోట్లలో 270 వోట్లు కనీసంగా రావలసి వుంటుంది.

ఈ విధంగా రానప్పుడు అమెరికా ప్రతినిధుల సభవారు మెజారిటీ వోటుతో అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు.

విజయవాడ, నవంబరు 6. ఆంధ్ర — కేరళ జట్టుల మధ్య జరిగే రంజీట్రోఫీ క్రికెట్ పోటీ ఆంధ్ర లయోలా కళాశాల ఆవరణలో జరుగుతుంది. వర్షాలవల్ల స్టేడియం మైదానం జంపయమైంది. పోటీ ఎనిమిదవ తేదీ ప్రారంభమవుతుంది.

తిరుపతిలో 350 గదుల సత్రం

21వ తేదీన ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: 50 లక్షల రూపాయలతో తిరుపతి దేవస్థానంవారు తిరుపతిలో కట్టించే 350 గదుల సత్రానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నవంబరు 21వ తేదీన శంకుస్థాపన చేస్తారు. ఆ సమావేశానికి దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు అధ్యక్షత వహిస్తారు.

ఈ సత్రంలో ఎవరైనా భక్తులు ఆరు నెలల రూపాయలు గనుక విరాళంగా యిచ్చినట్లయితే ఆ గది వారి పేరిట కడతారని శ్రీ రామలింగరాజు చెప్పారు. కొండమీద కొత్తగా కుటీరాలుకట్టే వద్దతికి స్వస్తిచెప్పవలసిందని ఈ పెద్దసత్రం నిర్మాణానికి తలపెట్టారు.

శ్రీశైలంలో ఒక లక్ష రూపాయల విరాళంతో ఒకసత్రంకట్టడానికి ఒక భక్తుడు నిన్న దేవాదాయ శాఖకు ఒక ఉత్తరం ఇచ్చిపోయారని అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని మంత్రి చెప్పారు.

చెరకు టన్ను 1 కి రు. 80 కి చెల్లింపు

పది ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీల నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 6.

వచ్చే సీజనులో చెరకు రైతులకు చెల్లించవలసిన చెరకు ధరను మెట్రిక్ టన్నుకు రు. 80 లుగా నిర్ణయించడానికి రాష్ట్రంలోని పది ప్రైవేట్ చక్కెర ఫ్యాక్టరీల ప్రతినిధులు నిన్న రాత్రి నిశ్చయించుకున్నారు.

దక్షిణభారత చక్కెర మిల్లుల సంఘం ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యాన వీరు సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చారు. బహిరంగ మార్కెట్‌లో చక్కెర ధరలు బాగా పడిపోయిందనుచు చెరకునకు టన్నుకు రు. 80 లకు మించి చెల్లిస్తే "గిట్టుబాటు కాద"ని సమావేశానంతరం సంఘం ప్రతినిధి ఒకరు తెల్పారు.

వచ్చే సీజనులో ప్రభుత్వ, సహకార రంగాలలోని చక్కెర ఫ్యాక్టరీలు చెరుకు రైతులకు, టన్నుకు రు. 100 లు చొప్పున చెరుకునకు ధర చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రకటించింది.

చెరుకుధర టన్నుకు రు. 100 లు చొప్పున నిర్ణయిస్తూ ప్రభుత్వం తాను చేసిన ప్రకటనను పునఃపరిశీలించుకోవాలని కోరుతూ సంఘం నిన్న పగటిపూట ఒక ప్రకటన చేసింది.

భావనాచారి విచారం

విజయవాడ, నవంబరు 6: సహకార చక్కెర ఫ్యాక్టరీలు చెరుకునకు చెల్లించవలసిన ధరను టన్నుకు రు. 100 లు చొప్పున రాష్ట్రప్రభుత్వం నిర్ణయించగా, దక్షిణభారత చక్కెర మిల్లుల యజమానుల సంఘం ఆ ధరను రు. 80 లకు నిర్ణయించడంపట్ల ఆంధ్రప్రదేశ్ చెరుకురైతుల సంఘం కార్యదర్శి శ్రీ బి. భావనాచారి నేడు విచారం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి చేసిన నిర్ణయం "మాకు అసంతృప్తికరంగా" ఉన్నప్పటికీ తమ సంఘం ఆయన పరిష్కర్తృత్వాన్ని ఆమోదించిందనీ, ఇప్పుడు ప్రైవేట్‌రంగంలో పోరాడటం తప్ప రైతులకు గత్యంతరం లేదనీ కూడా శ్రీ భావనాచారి పిఠాపురంనుంచి పి. టి. ఐ. వార్తా సంస్థకు శాంతిధార సంపాదకులు ప్రకటనలో పేర్కొన్నారు.

ఇకపై తీసుకొనవలసిన చర్యను గూర్చి ఒక నిర్ణయానికి రావేందుకు సరుకు రైతుల సంఘం త్వరలో కార్యవర్గ సంఘం సమావేశం కాగలదని కూడా కార్యదర్శి తెలియజేశారు.

యుగోస్లావియాకు భారత్ ఎగుమతులు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 6: భారతీయ దిగుమతులకు నౌకారవాణా చార్జీలలో 20 శాతం సబ్సిడీ యిచ్చడానికి యుగోస్లావియా ప్రభుత్వం అంగీకరించింది.

భారత్ యుగోస్లావ్ వాణిజ్య సంఘం అధ్యక్షుడు శ్రీ కె. కె. జజోజజోడియా నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, రెండు యుగోస్లావియా ప్రతినిధి వర్గాలు ఒకటి వ్యాపార ప్రతినిధులతోను, మరొకటి అధికారులతోనుకలసి త్వరలో భారత్‌రాగలవని, రెండు దేశాల మధ్య ఆర్థిక, వాణిజ్య సహకారం పెంపొందే అవకాశాలను అన్వేషించగలవని చెప్పారు.

తాము గత ఏప్రిల్‌లో యుగోస్లావియా సందర్శించామని, ఆ దేశానికి భారత్‌ఎగుమతులు పెరిగే అవకాశాలు కలవని తాము తెలుసుకున్నామని అంతేగాక రెండు దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధిపట్ల యుగోస్లావ్ ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నదని ఆయన తెలిపారు.

యుగోస్లావియాలో మనదేశానికి చెందిన తేయాకు, వస్త్రాలు, పట్టు, సిల్కు, రేయాన్‌వస్త్రాలు, జనపనార వస్తువులు, మైకా, ఇంజనీరింగ్ వస్తువులు, రంగులు, స్టీరైన్, వార్నిష్‌లు, ప్లాస్టిక్ సామగ్రి, పెట్రోలియంకోక్, మరికొన్ని రసాయనాలకు చక్కని మార్కెట్ సౌకర్యాలు కలవని శ్రీ జజోడియా పేర్కొన్నారు.

యుగోస్లావియాకు భారత్ ఎగుమతులు 1967—68లో 11.54 కోట్ల రూపాయలకు పెరిగాయి.

కేంద్ర ఉద్యోగులపై కేసుల పరిష్కారం

— 11 మంది ఎం. పీ. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 6: గత సెప్టెంబరు 19 వ తేదీన జరిగిన సమ్మెలో పాల్గొన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై పెట్టబడిన కేసులను త్వరగా పరిష్కరించాలని 11 మంది పార్లమెంటు సభ్యులు ప్రధాన మంత్రికి, దేశీయాంగమంత్రికి ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

4 వేల మంది తొలగించబడిన ఉద్యోగులను తిరిగి నియమించనందుకు వీరు తమ ప్రకటనలో వివరాలు వ్యక్తపరచారు. ఇతరులపై కోర్టులలో కేసులు ఇంకా కొనసాగుతున్నవన్నారు.

ఈ సంయుక్త ప్రకటన మీద శ్రీయుతులు ఎన్. ఎస్. జెనర్జీ, హెచ్. ఎన్. ముఖర్జీ, ఎన్. సి. చటర్జీ, బలరామదోక్, ఆర్. కె. అమీన్, జ్యోతిర్మయిబాసు, ఎస్. ఎల్. సోంధి, టి. కె. చౌధురి, గౌరి ఎదరహరి, శివ చంద్ర జా, చిత్తబాసులు సంతకాలు చేశారు.

మధురానియాలో పోలీసులకు గాయాలు

మధురానియా, నవంబర్ 6: మూడు కళాశాలల వెయ్యిమంది విద్యార్థులు రాళ్లు రువ్విన ఫలితంగా మేజిస్ట్రేట్ శ్రీ గురుదేవ్ సింగ్ బారే, ఇన్‌స్పెక్టర్ శ్రీ రణదీర్‌సింగ్‌లతో సహా దాదాపు 30 మంది పోలీసులకు గాయాలు అయినాయి.

విద్యార్థులు రాళ్లు రువ్విన్నప్పుడు ప్రభుత్వ (బాలుర) కళాశాల వెయ్యిమంది పోలీసులు రెండుసార్లు బాష్పవాయు ప్రయోగం చేశారు.

పంజాబ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ సురేందర్ సింగ్‌తో సహా దాదాపు 40 మంది నిషేధం ఉత్తర్వులను ఉల్లంఘించారన్న ఆరోపణపై అరెస్టు చేశారు.

విజయవాడ స్పెషల్ ఆఫీసరు

శ్రీ ప్రేమచంద్ నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 6: విజయవాడ పురపాలక సంఘం కార్యదర్శిగాను స్పెషల్ ఆఫీసరుగాను శ్రీ ప్రేమ్‌చంద్‌ను ప్రభుత్వం నియమించింది. వీరు ఇదివరకు వరంగల్లులో పని చేశారు.

గౌహతిలో స్వల్పభూకంపం

గౌహతి, నవంబరు 6: గౌహతిలోను, బ్రహ్మపుత్రా లోయలోను మరి కొన్ని ప్రాంతాలలోను నేటి ఉదయం 5.15 గంటలకు స్వల్పంగా భూమి కంపించింది.

భూకంపం 10 సెకన్లు వున్నది. ఆస్తి నష్టం సంభవించినట్లు వార్తలు రాలేదు.

ఉస్మానియా స్నాతకోత్సవం

హైదరాబాద్, నవంబరు 6: ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి స్నాతకోత్సవం 1968 డిసెంబర్‌లో జరుగవచ్చునని తెలుస్తున్నది. (అసలు తేదీ తదుపరి ప్రకటిస్తారు.)

మద్య నిషేధ మండలికి సుశీలాసయ్యర్ రాజీనామా

కేంద్ర ఆరోగ్యశాఖ మాజీమంత్రి డాక్టర్ సుశీలా సయ్యర్,

కున్నూనగర్, నవంబర్ 6: అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షురాలిని రాజీనామా యిచ్చినట్లు నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

నిన్న ఇక్కడి ఎ. ఐ. సి. సి. సమావేశంలో పొరపాటు అంచనా అయిందన్న కారణంగా తాము మద్య నిషేధం పై ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదించడం జరిగింది. [illegible] రాజీనామా చేసినట్లు చెప్పబడు నున్నది.

దేశసమస్యలకు అనుగుణంగా కాంగ్రెసు పార్టీకి కొత్త రూపం

ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధానమంత్రి ఉద్బోధ: సమస్యల పరిష్కారానికి గాంధీ మార్గమే శరణ్యమని వివరణ

ఏ. బి. కన్‌హోనగర్ నవంబర 6

దేశానికి తటస్థిస్తున్న సవాళ్ళను ఎదుర్కొనగలిగేందుకు కాంగ్రెసుపార్టీకి "ఒక నూతన ధోరణిని, నూతన రూపాన్ని" సమకూర్చవలసిందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెసువాదులను నేడు కోరారు.

ఏ. ఐ. సి. సి. ఉదయం సమావేశంలో గాంధి శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీమతి గాంధి జోక్యం కల్పించుకుంటూ, దేశం ఇతోధికంగా ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులు ప్రగతికి సూచనలనీ, వాటిని చూచి క్రుంగిపోరాదనీ కూడా హితవు చెప్పారు.

"ఏమి చేయాలి, పోరాడాలి అన్న సంకల్పం" ప్రజలకు ఇప్పటికీ ఉన్నదన్న విషయం గుర్తుంచుకోవాలనీ, అయితే ఆ సంకల్పాన్ని ప్రోత్సహించడం ఎలా అన్నదే సమస్య అనీ ప్రధాన మంత్రి అన్నారు.

"మహాత్ముని ఋషి, రాజకీయవేత్త, విప్లవవాది"గా అభివర్ణిస్తూ, ఆయన అందజేసిన సత్యం, అహింస, శాంతి సందేశం, అది ప్రబోధించబడిన కాలానికంటే కూడా ఈనాటి పరిస్థితులకు మరింత ముఖ్యమైనదని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

"ఆ సందేశాన్ని విస్తృత ప్రాతిపదికై అనుష్ఠించాలి. అది జరగనివాడు వివిధ కార్యక్రమాలకు సమకూరే విజయం పైకి కనిపించేది మాత్రమే అవుతుంది" అని ఆమె వివరించారు.

పార్టీ బలహీనతను గూర్చి మాత్రమే మాట్లాడే వారిని ప్రధాన మంత్రి మందలించారు. ఇలాంటి విషయాల ప్రస్తావనరాని, ఎ. ఐ. సి. సి. సమావేశం తమకు జ్ఞాపకం ఉన్నంతలో లేదన్నారు. ముటాతత్వం, పిలికలు మొదలైనవి ఎప్పుడూ ఉండనే ఉన్నవనీ, ఈ లోపాలను తొలగించుకునేందుకు నిస్పందేహంగా కృషి జరుగవలసిందేననీ, అయితే విమర్శకులు విశాల దృక్పథాన్ని అలవరచుకొనడం కూడా అవసరమనీ ఆమె అన్నారు.

అధిక సంఖ్యాకుల మతం గొప్పదంటూ నినాదాలు చేసేవారిని గూర్చి ప్రజలకు ప్రధాన మంత్రి హెచ్చరికచేస్తూ, దేశ చరిత్రను తిప్పి వ్రాయడం, ఉమ్మడి సంస్కృతిని మార్చివేయడం వారి లక్ష్యమన్నారు. గాంధీజీ కలలుకన్న స్వతంత్ర భారత దేశానికి ఇంతకంటే ప్రమాదకరమైనది మరేదైనా ఉన్నదా? అని ఆమె ప్రశ్నించారు.

దేశం సమిష్టిరూపం, ప్రజల సమైక్యతలోపిస్తే ఏ కార్యక్రమాలు విజయవంతం కావని, నవభారత ప్రాతిపదికే అంతరిస్తుందని ఆమె హెచ్చరిక చేశారు.

విదేశీ వ్యవహారాలను, లాటిన్ అమెరికా

(మిగతా 4 వ పేజీలో)

ఏ. ఐ. సి. సి. సభలు సమాప్తం

కున్నూనగర్, నవంబరు 6: రెండు రోజులపాటు భక్తుడ జరిగిన ఏ. ఐ. సి. సి. సమావేశాలు నేటి సాయంత్రం ఏడు గంటలకు జాతీయ గీతాలాపనతో సమాప్తమైనవి.

గాంధీ శతజయంతి: కాంగ్రెస్ కార్యక్రమం

ఏ. ఐ. సి. సి. ఆమోదం

కున్నూనగర్, నవంబరు 6: గాంధీ శతజయంత్యుత్సవ కార్యక్రమంపై ప్రతిపాదించబడిన ఒక తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. నేడు ఆమోదించింది.

గాంధీజీ హత్యకావించబడిన బిర్లాభవనాన్ని జాతీయ స్మారక చిహ్నంగా వుంచేందుకు దాన్ని ప్రభుత్వం స్వాధీనపరుచుకోవాలని ఈ తీర్మానానికి వచ్చిన సవరణను ఎ. ఐ. సి. సి. తిరస్కరించింది.

పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ ఎస్. ఎస్. మిశ్రా ప్రతిపాదించిన పై సవరణ 34—24 రేట్లతేడాతో వీగిపోయింది.

బొంబాయి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. కె. హఫీజ్కా ప్రతిపాదించిన సవరణను ఆమోదించిన తరువాత అధికార తీర్మానం ఆమోదించబడింది.

ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మాట్లాడుతూ పార్టీ సభ్యులపై విమర్శ చేయడం గాంధీజీ పద్ధతి కాదని, దేశ విభజనను ఆమోదించాలని పార్టీ కార్యవర్గం చేసిన నిర్ణయంలో గాంధీజీ విధిధారని కార్యవర్గ నిర్ణయం తనఆలోచనా విధానానికి అనుగుణంగా లేనప్పటికీ, కార్యవర్గం ఆమోదించినందున తాను వ్యతిరేకించబోనని చెప్పారని తెలిపారు.

గాంధిమహాత్ముని బోధనలను కాంగ్రెసువాదులు పాటించి సమైక్యంతో పనిచేస్తే దేశంలో విప్లవకర పరిణామాలు రాగలవని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

ఏ. ఐ. సి. సి. ఆమోదించిన తీర్మానంలో క్రింది అంశాలు వున్నవి. అస్పృశ్యతా నివారణ, అందరికీ మంచినీటి సౌకర్యం కల్పన వారిరుధ్య కార్యక్రమంతో ప్రజలలో ఐక్యతాసాధనకు కృషి. ఈ లక్ష్యాలను కొద్ది సంవత్సరాలలోనే సాధించాలని పేర్కొన బడింది.

నవభారత నిర్మాణం కోసం గాంధీజీకన్న కలలను సాకారం చేయడానికి కాంగ్రెసువాదులంతా పునరంకితులు కావాలని, దుస్థితిలో వున్నంతకాలదాకేవ ప్రజలలో నూతన ఆశలు చిగురింపజేయాలని తీర్మానంలో కోరబడింది.

నేటి చర్చ సందర్భంలో పెక్కుమంది సభ్యులు మాట్లాడుతూ, కాంగ్రెసు పార్టీ గాంధిజీ ఆదర్శాలకు దూరమైనదన్నవిషయాన్ని పేర్కొంటూ, మహాత్ముని సిద్ధాంతాలకు పాటించడం ద్వారా పార్టీని పునరుజ్జీవింపజేయడానికి కృషి చేయాలని కొక్కిచెప్పారు.

విదేశీయాంగ విధానం, ప్రభుత్వోద్యోగుల ఆందోళనలు, రాష్ట్రపతి ఆదేశాలను కేరళ ఐక్యసంఘటన ప్రభుత్వఖాతరు చేయక పోవడం వంటి ముఖ్య సమస్యలను పార్టీ నాయకత్వం ఏ. ఐ. సి. సి. ముందుకు తీసుకురావటం లేదని కొంత మంది సభ్యులు విమర్శించారు.

హనుమంతయ్య సమర్థన

సనాజీ, నవంబరు 6: కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించటానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఏ. ఐ. సి. సి.కి తాము ఒక తీర్మానం సమర్పించటం సబబేనని శ్రీ హనుమంతయ్య నేడు సమర్థించుకున్నారు.

తను ప్రవర్తనపై కేంద్ర క్రమశిక్షణ సంఘం విచారణ జరుపాలని కాంగ్రెస్ కార్యవర్గం చేసిన నిర్ణయం గురించి తమకు అధికార యుతంగా తెలుపలేదని విలేకరులతో ప్రసంగిస్తూ శ్రీ హనుమంతయ్య అన్నారు.

విదేశాలనా సంస్కరణల సంఘం సూచన ప్రకారం ఒక లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయటానికి పై మూడు ప్రభుత్వం ఆమోదించినందుననే తాము శ్రీ నిజలింగప్ప పై వచ్చిన ఆరోపణలను గూర్చి దర్యాప్తు జరుపవలెనని ఒక తీర్మానం సమర్పించానని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్

(డాం)

టెండరు నోటీసు

నం. I/CC-68-69 తేది 1—11—68

ఈ క్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రిజిస్టర్డు (I II&III) కంట్రాక్టర్లనుంచియు మరియు ఆంధ్రప్రదేశ్, కేంద్ర ప్రభుత్వ శాఖ ఏ రాష్ట్ర ప్రభుత్వంలో నైనను రిజిస్టరైయున్న కంట్రాక్టర్ల నుంచి నూతరం టెండింగ్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, నాగార్జునసాగర్‌డామ్, విజయపురి నార్త్, మిరియాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారిచే 2—12—1968 తేది సా. 4 గంటలవరకు స్వీకరించబడి, అదే రోజు సా. 4—15 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూలు సెట్టు ఒకటికి రూ. 5—15 వంతున చెల్లించి సదరు అధికారి కార్యాలయములో 15—11—68 నుంచి 30—11—68 వరకు ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

పని పేరు:—68 సీజనుకు కుడి, ఎడమ గట్లను కలుపుతూ కృష్ణానదిమీద డౌన్‌స్ట్రీమ్‌వైపుఆప్రోర్‌రోడ్డు ఏర్పాటు చేయుట.

డిపాజిటు చేయవలసిన ధరావతు:— రు. 4600/—

పని పూర్తి చేయవలసిన కాలము:— ఒక వేల.

కాంట్రాక్టు తరహా:—కె—2.

ప్రకటన

మేము 2—11—68 తేది రాత్రి నందిగామలోయుండగా 1. కొణిదెన వెంకటప్పయ్య, 2 కొండబోలు గోపాలరావు, 3 కొణిదెన సూర్యనారాయణ, 4. పద్మారి రాధా అనువారలున్నురున్నూ వానోటలోగుడ్డలుకుక్కికారులోఎక్కించుకొని విజయవాడకు తీసుకొని వచ్చి పెందుర్తి వెంకటసుబ్బయ్య, అడ్వొకేటుగారి యింట్లో మన్నుఅట్టి పెట్టి మన్నుచంపుతామనిభయపెట్టి మబ్బయ్య చౌదరిగారితోనూ కలసి నాచేత 21—6—68 శ్రీ లక్ష్మీఅభిలాండేశ్వరి, కాపా కమలాకరరావుగారి పేర వ్రాయించియిచ్చిన ఎగ్రిమెంటుక్రింద క్రయధనంరు.12000/—లు నా యెదుట యివ్వలేదని, కాపా కమలాకరరావుగారుసత్యనారాయణగారలు నాదగ్గరకుచిత్తుతో సహీచేసి ఒక యగ్రిమెంటు వ్రాయమని ఆడిగి, ఎగ్రిమెంటు వ్రాయించుకున్నారనియు సదరు ఎగ్రిమెంటుమీద సదరు కమలాకరరావు సత్యనారాయణగార్లు తీసుకొనివెళ్లి 1, 2రోజులతర్వాత నాదగ్గరకువచ్చినదరువఎగ్రిమెంట్నునాకుచూపించి సదరు శ్రీలక్ష్మీఅభిలాండేశ్వరిగారు వంతకములు పెట్టినదానికు మీరుదస్తూరివేయమని నన్ను అడిగి నాచేత దస్తూరి వేయించుకొనియున్నారనియు నన్ను బెదరించి నాచేత అఫిడవిట్టు వ్రాయించినారు. తేది 3—11—68 రాత్రి 2 గంటలకు వదలిపెట్టినారు. సదరు అఫిడవిట్టులోని వంగతులు నిజములావు. పైనయిదుగురునైన నేను క్రిమినల్ చార్జి అడుగుచున్నాను. సదరు అఫిడవిట్టుమీద నేను వంతకముగాని, తేదిగాని వేసియుండలేదు. నేను దుపదిముందు వంతకము చేయలేదు. సదరు ఎగ్రిమెంటు సదరు శ్రీ లక్ష్మీ అభిలాండేశ్వరిగారు నన్ను స్వయముగా పిలిపించి వ్రాయించిరు. 12000/—లు తీసుకొని నా యెదుటనే వంతకములు పెట్టినది. నా యెదుటనే సాక్షులు వంతకములు పెట్టినారు. సదరు అఫిడవిట్టు నన్ను బలవంతపేరదని యిందుమూలముగా తెలియజేయుటమైనది.

శివకోటి సుబ్బరామమూర్తి, నందిగామ.

పిలుపు మార్పు

విజయవాడ డి.యి.టి. ఆఫీసులో క్లర్కుగా పనిచేయుచున్న నేరెల్లపుల్లయ్యలను నేను యికనుండి నేరెల్లకోటేశ్వరరావుగా వ్యవహరించెదనని యిందుమూలముగా తెలియజేయుడమైనది.

యిసరి అమ్మకము

HP 22-24 RPM 400-Type EO-"ఇంపీరియల్ కైగ్లీ" ఇంగ్లాండులో తయారైన పరికొత్త మోడల్, కండిషన్‌లో వున్నది అమ్మబడును. వివరములకు: S. Manavalan (Mechanic) Mandi Theruvu, Near Taluk Office) Kancheepuram.

ప్రకటన

అఖిలభారత పరిశుద్ధ సమాజ కూటం, 1968—హైదరాబాద్.

హైదరాబాద్‌నందు అఖిలభారత పరిశుద్ధ క్రైస్తవ మహాసభలు 1968 నవంబరు 9వ తేదీనుండి 17వ తేదీవరకు, ముషీరాబాద్ రోడ్, గోల్కొండ చౌరస్తా వద్దనున్న "HEBRON" ఆవరణములో జరుగును.

కాలములు: ఉదయం 10—30 గం. సాయంకాలం: 7—00 గం.

దూరంనుండి వచ్చువారికి వసతి భోజన ఏర్పాట్లు చేయబడును. మిమ్మును హృదయపూర్వకముగా ఆహ్వానించుచున్నాము.

— భక్త సంఘం.

లోకల్ లైబ్రరీ అథారిటి

గుంటూరు

1968-'69 టెండరునోటీసు

1. రూ. 1,500 ల విలువకు స్టేషనరీ కట్టవలసిన ధరావతు రూ. 75 లు
2. రూ. 10,000ల విలువకు అచ్చుపనులు కట్టవలసిన ధరావతు రూ. 250 లు
3. రూ.5000ల విలువకుబైండింగ్‌పనులు కట్టవలసిన ధరావతు రూ. 125 లు
4. రూ.5000ల విలువకుబైండింగుసామానులు—కట్టవలసినధరావతురూ.125లు
5. రూ. 10000 ల విలువకు ఫర్నిచరు కట్టవలసిన ధరావతు రూ. 250 లు

పై నుదహరించిన పనులకుగాను సీల్డు టెండర్లు, దాని కగు ధరావతు చలానాతో సహా గుంటూరుతిల్లాలోని ఏ స్టేట్ బ్యాంకు అన్ ఇండియాకుగాని, సబ్ ట్రెజరీకి గాని ఈ క్రింద చూపబడిన హెడ్డుకు చలానా ద్వారా ధరావతు చెల్లించవలెను.

"P II Deposit not Bearing interest IV L. F other Miscellaneous Library Fund."

చలాను వానియొక్క ప్రతి యిచ్చి టెండరు దరఖాస్తులతో జతపరచి 15-11-68 వ తేది సాయంకాలం 4—00 గం. లోపు సెక్రెటరీ, లోకల్ లైబ్రరీ అథారిటీ, గుంటూరు—2కు చేరునట్లు పంపుకొనవలెను.

సీల్డు టెండరు అదే తేది సాయంకాలం 4—30 గంటలకు హాజరుగానున్న టెండరుదార్ల సమక్షములో సెక్రెటరీ చేతగాని లేక వారిచే అనుమతిపొందినవారిచేగానితెరువబడును.

ధరఖాస్తు ఫారములు విబంధనలు ఉచితముగా ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును.

బి. వెంకటేశ్వర్లు,
సెక్రటరీ
గుంటూరు జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ
గుంటూరు.

ఏడేళ్లలో పూర్తిమద్యనిషేధానికి ఏ. ఐ. సి. సి. ఆమోదముద్ర

కాంగ్రెసు నాయకుల వివాదానికి స్వస్తి

ఖమ్మం నగరం, నవంబరు 5

మహాత్మా గాంధి శతజయంతి — 1969 అక్టోబరు 2 నాటి నుంచి దశలవారీగా పూర్తి మద్యపాన నిషేధాన్ని అమలు చేయాలని ఏ ఐ సి సి నిన్న రాత్రి తీర్మానించింది మద్యనిషేధం అమలుకు గడువును నిర్ణయించడంపై కాంగ్రెసు కార్యవర్గం యీ రాజీ ప్రతిపాదనను చేసింది.

గడువును నిర్ణయించడానికి కార్యవర్గం మున్ను సుముఖంగా లేదు కాని ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ ఎత్తుగడల వల్ల ఏడేళ్ళ గడువును సూచించింది.

మద్యనిషేధం అమలుకు సమంజసమైన కాలపరిమితిని నిర్ణయించక పోతే, ఎ.ఐ.సి.సి.లో తాము రిక్విజిషనిస్టుల తీర్మానాన్ని బలపరచగలమని కార్యవర్గ సమావేశంలో మొరార్జీ చెప్పారు.

రాజీ చేయడానికి తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొదటి చొరవ తీసుకున్నారు. ఆయన పదేళ్ళగడువును సూచించారుకాని ఇందుకు శ్రీ మొరార్జీదేశాయ్ అంగీకరించలేదు. అంత ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా ఏడేళ్ళగడువును ప్రతిపాదించారు. ఈ సూచనను శ్రీ మొరార్జీ అంగీకరిస్తూ అక్టోబరు 2నుంచి యీ గడువు కాలం ప్రారంభం కావాలన్న షరతును పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యవర్గం తరపున శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న మద్యనిషేధం తీర్మానాన్ని సవరణ ప్రతిపాదించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రతిపాదించినసవరణలో రిక్విజిషనిస్టుల తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి. ఆమోదించింది.

నవ్వే అక్టోబరు నుంచి ఏడేళ్ళలో పూర్తి మద్య నిషేధాన్ని అమలు చేయడానికి ముఖ్యమంత్రులలో సంప్రదించి ఒక కార్యక్రమాన్ని రూపొందించే అధికారాన్ని యీ తీర్మానం కార్యవర్గానికి యిస్తోంది.

ఈ తీర్మానాన్ని ముగ్గురు సభ్యులు మాత్రం వ్యతిరేకించారు.

ఈ సమస్యను ఆవేశ పూరిత దృక్పథంతో కాక ఆచరణాత్మకమైన దృక్పథంతో పరిశీలించవలసిందిగా కాంగ్రెసు వాదులకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధానికి అనుకూలంగా ప్రజాభిప్రాయం పెలవడానికి తీర్మాన ప్రతిపాదకురాలు డాక్టర్ సుశీల నయ్యర్ ఆధ్వర్యం వహించవలసిందిగా కోరారు.

ఏవిధంగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలి, దానికి పరిమితులు ఏమిటి అన్న అంశం యోచించాలి. ఈ పరిమితుల విషయం జాగ్రత్తగా ఉండక పోతే చిక్కులు ఎదుర్కొనవలసివస్తుందన్నారు.

పూర్తి మద్యనిషేధం అన్నది లేదన్నారు. మద్యంవినియోగం అన్నది లేని దశను (దొంగ సారాదారు) మనంచేరలేమన్నారు.

మద్యనిషేధాన్ని అమలుపరచడంలో కొన్ని వర్గాలను మినహాయించవలసి ఉంటుంది. సైన్యంవంటివి వాటి క్రిందకు వస్తాయి. విదేశీ యాత్రికులను కూడా మినహాయించవలసి వుంటుంది. యాత్రికుల ద్వారా పరిశీలకులకు లభిస్తుంది. మనం అనుకూల వాతావరణం సృష్టించకపోతే మనలను ఎవరూ మన్నించరు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. మనము చూడడానికి వచ్చేవారికి నైతిక ప్రమాణాలు మనం నిర్ణయించరాదన్నారు.

అనేక అంశాలలో మద్యనిషేధాన్ని మినహాయించవలసి వుంటుంది. అందువల్ల మనకు పూర్తిగా మద్యనిషేధం అన్న అంశంపై యోచించరాదు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మద్యనిషేధం అమలు విషయంలోచిక్కులు ఎందుకు పొడజూపాయో మద్యనిషేధం కావాలనేవారు పరిశీలించవలసిందిగా ఆయన కోరారు చట్టం అమలిద్వారా మద్యనిషేధం సట్ల నైతిక పద్ధతుల పద్ధతిలో మన్నారు. ప్రజాబలిమి దానికి ఉండాలన్నారు.

ముఖ్యమంత్రులు మద్యనిషేధం విషయంలో తరోగమనం చూపిస్తున్నారనడానికి బదులుగా మద్యనిషేధం కావాలనేవారు పై అంశాన్ని పరిశీలించవలసిందిగా కోరారు

ఎవరినైనానిందించవలసివుంటేయాసంస్థను (కాంగ్రెసు)ను నిందించాలి మద్యనిషేధాన్ని బలపరచే విధంగా ప్రజాభిప్రాయం రూపొందించనందుకు అలా చేయాలన్నారు. ప్రజలలో సంబంధాలు పెట్టుకుని మద్యనిషేధం ఆవశ్యకతను వారికి వివరించి వారికి నచ్చచెప్పాలి. దేశం అంతటా అలాంటి ప్రచారం జరగాలి అని అన్నారు.

మద్యనిషేధం కోసం అంకితమయి కాంగ్రెసు వారు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి ప్రజలతో సంబంధాలు పెట్టుకోవాలి. మద్యనిషేధం కావాలని గట్టిగా వాదించేవారిలో ఎందరు యీవిధంగా చేయడానికి సంసిద్ధంగా ఉన్నారన్నప్పుడు ప్రేక్షకుల గ్యాలరీలనుంచి హర్షధ్వనాలు మిన్నుముట్టాయి. ప్రజాబలిమి లేకుండా చట్టం చేయడంవల్ల గుండాలకు, దొంగసారా వ్యాపారులకు తదితర సంఘవిద్రోహ శక్తులకు పనం అవకాశం కల్పిస్తున్నవారంకాగలమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

మద్యనిషేధం విషయంలో రాజకీయ స్వార్థప్రయోజనపరులు కూడా ఉన్నారన్నారు.

ఈ అంశాలను ఎ. ఐ. సి. సి. గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. లేక పోతే ఒకటి తెరుపుకూ మరొకటి చేసినవారమవుతామని ఆయన అన్నారు.

అధికార సవరణను ఆమోదించ వలసిందిగా తీర్మాన ప్రతిపాదకులకు శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. 1969 అక్టోబరు 2 అన్న అనడం తీర్మానంలోని తేదీ ఆచరణ సాధ్యం అయినదికావని అందువల్ల దశలవారీగా ఏడు సంవత్సరాలలో అమలు అన్న అంశాన్ని కార్యవర్గం ప్రతిపాదించిందని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రానికి వచ్చే ఆదాయంలోటును నర్దుబాటు చేసుకోవడానికి ఎక్కువ కాల వ్యవధి ఉంటుందన్నారు. అమలులోగల చిక్కులు వెలికి వస్తాయి. లోపాలుసర్దుకోవచ్చు.దశలవారీ కార్యక్రమంఅమలువల్ల అవసరమైనప్రజాభిప్రాయం రూపొందించుకోవడానికి కాంగ్రెసు వాదులకు అవకాశముంటుందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఎక్సైజుద్వారా వచ్చే ఆదాయం రాష్ట్రాలకు లోపిస్తున్నదన్న వాదాన్ని శ్రీమతి ఆర్య నాయకి సవాల్ చేశారు. అందువల్లనే వ్రత్యామ్నాయంగా అమ్మకంపన్ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

మద్యనిషేధంవల్ల మహిళలకు ప్రయోజనం సమకూరిందన్నారు. పూర్తి మద్యనిషేధం అమలుకు ఏడు సంవత్సరాల కాల పరిమితిని తగ్గించాలన్నారు.

మద్యపాననిషేధం అమలు పరచడానికి ఏడు సంవత్సరాల కాలం పరిమితిగా నిర్ణయించడాన్ని శ్రీ మొరార్జీదేశాయ్ వ్యతిరేకించారు. దేశంఅంతటా మద్యనిషేధం ప్రవేశ పెట్టడం సాధ్యంకాదన్నారు.

నిష్ప్రయోజనమైన మద్యనిషేధం చర్యపట్ల ఆయన విచారం వ్యక్తపరచారు. ఆత్యవసర సమస్యలను సమావేశంవారు చర్చించలన్నారు. నిరుద్యోగ సమస్య, దశలవారీఅర్థికి కార్యక్రమం అమలు మొదలయినవి చర్చించడం సమంజసమన్నారు.

శక్తితో మద్యనిషేధాన్ని అమలుపరచలేదని శ్రీఆర్. ఎస్. పాండే అన్నారు.

మద్యనిషేధం లేక పోతే మధ్య తరగతి, పేదప్రజల పరిస్థితి మెరుగు పడగలదని శ్రీ పి. చెంగల్వరాయన్ పేర్కొన్నారు. సర్వోత్మా గాంధి ఆశయసిద్ధికోసం మద్యనిషేధం మనం అమలుపరుద్దామని అన్నారు.

మద్యనిషేధాన్ని, స్వర్ణ నియంత్రణను రద్దుపరచాలని శ్రీ ఎస్. పి. సి. నాయుడు పేర్కొన్నారు. ఈ రెండు సమస్యలు విషం పైనాయున్నారు. భవిష్యత్తులోమద్యనిషేధాన్ని అమలు పరచ దలిస్తే ప్రజాభిప్రాయం తీసుకోవలన్నారు. మద్యనిషేధం తొలగించడంకు స్వస్తిపలికి ప్రభుత్వాన్నిఅయిన అభినందించారు.

సమాజం ఆలోచనపరమైతే మద్యనిషేధం ఫలప్రదం కాగలదని బిహార్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎన్. యాజ్ఞిక్ అన్నారు.

మద్యనిషేధం సమాజంలో నైతిక స్థాయిని దిగజారుస్తున్నదన్నారు.

మద్యనిషేధం గట్టిగా కావాలని పరిశీలించిందరు అనుకు గట్టి అన్న వ్యక్తులు విధి ప్రజలకు, నచ్చ చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

కొన్ని ప్రాంతాలలో మద్య నిషేధం ఏర్పడ్డ సమయ విద్రోహ శక్తులకు పూర్తి అవకాశం సరుకూరిందన్నారు.

గాంధిజీ శతజయంతి సంవత్సరంలో ఆచరణయోగ్యమైన కార్యక్రమం చేపట్టాని ప్రచారం చేయాలన్నారు.

చట్టం ద్వారా అమలు పరచడం కాక ప్రజలకు నచ్చచెప్పడం ద్వారా మద్యనిషేధం కొనసాగించాలని డాక్టర్ సుశీలానయ్యర్ ఒక ఉద్యమం చేపట్టాలని శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

మద్యనిషేధం ఆమోదించిన విధానమని ఆయన అన్నారు. కొన్ని ఇబ్బందులు ఉన్నంత మాత్రాన దానిని విడనాడరాదన్నారు.

మద్యనిషేధానికి సంబంధించినంతవరకు ఆదర్శం నిష్ఠయంలో అభిప్రాయభేదంలేదని శ్రీ ఆర్. ఎస్. పాండే అన్నారు. అయితే దానిని శాసనం ద్వారా అమల పరచడాన్ని ఆయన విమర్శించారు.

మద్యనిషేధానికి పూర్తి ప్రజాసహకారం ఉంటే కాంగ్రెసు ఈ విషయంలో ప్రజల మధ్య పని చేస్తే ఆ పథకం ఫలప్రదమవుతుందని శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

పరిశీలకాంతానికి మద్యనిషేధం పూర్తిగా అమలు కావాలి శ్రీ కార్నిక్ కోరాన్ అన్నారు.

శ్రామిక వర్గానికి మద్యనిషేధం మేలు చేస్తుందని బిహార్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ పేర్కొన్నారు.

మద్యపాన నిషేధం పై ప్రచారం సాగించడానికి అఖిలభారత సంస్థను ఏర్పాటు చేయాలని అన్ని స్థాయిలలోను దాని శాఖలు ఉండాలని ఉక్కు గనుల సహాయమంత్రి శ్రీ పి. సి. లోరీ సూచించారు. మద్యనిషేధం అమలువల్ల గత సంవత్సరం మద్యనిషేధాన్ని ఆయన ప్రస్తావించారు. దొంగ రవాణా వ్యాపారులు అవినీతి దొంగసారా తయారీ పూపోలీతంగా రూపొందడం జరిగిందన్నారు. అయితే మద్య నిషేధాన్ని చట్టం ద్వారా అమలు పరచడం కష్టమైన అంశం అని ఆయన పేర్కొన్నారు.

ఈ సమస్య పై తమను అనుసరించమని కాంగ్రెసేతర మంత్రివర్గాలను కోరడం కూడా క్లిష్టమైన అంశంగా ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలయినా కాంగ్రెసేతర ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలయినా రాజ్యాంగంలోని 37 వ నిబంధనకు కట్టుబడి ఉన్నాయని తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీమతి తారాబాయ్ చెప్పారు.

మద్రాసు, గుజరాత్ ప్రభుత్వాలను ఆమె అభినందించారు.

మద్యనిషేధం సమస్యను విజ్ఞానయుతంగా పరిశీలించాలని శ్రీ ఎం. వి. కృష్ణప్ప అన్నారు.

చట్టంలేకుండా మద్యనిషేధాన్ని అమలు పరచలేమని డాక్టర్ నయ్యర్ చర్చకు సమాధానంచెబుతూ అన్నారు.

శాసనం లేకుండా చేయడానికి ఏడు సంవత్సరాల పరిమితిని ఉద్దేశిస్తే అది కేవలం కన్నీటి తుడుపుకాగలదని ఆమె అన్నారు.

అయితే కాంగ్రెసు మంత్రివర్గంగల అన్ని రాష్ట్రాలలో అమలు విషయంలో ఒకే పద్ధతి ఉండడంకోసం తాము సవరణను ఆమోదిస్తున్నామన్నారు.

డాక్టర్ సుశీలానయ్యర్ అధికార సవరణను ఆమోదిస్తూ మద్యనిషేధ కార్యక్రమాన్ని ఏడేళ్లలో కచ్చితం కాంగ్రెస్ ప్రభుత్వాలయినా అనులు చేయాలన్నారు. ఇంతకన్నా తక్కువ వ్యవధిలో అమలు చేస్తే మరీ మంచిదన్నారు.

ఇతర సవరణలను ఉపసంహరించుకున్నారు. సవరణలో తీర్మానాన్ని వోటింగుకు పెట్టగా ముగ్గురు మాత్రం వ్యతిరేకంగా వోటువేశారు. వీరు ముగ్గురూ శ్రీ ఎస్. పి. సి. నాయుడు, శ్రీ మోహన్‌ధారియా, శ్రీ చంద్రశేఖర్ పార్లమెంటు సభ్యులే.

అనంతరం నేటి ఉదయం 10 గంటలకు సమావేశం వాయిదా పడింది.

తీర్మానం పూర్తిపాఠం

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ వారు నిన్న ఆమోదించిన ప్రొహిబిషన్‌కుసంబంధించినతీర్మానం పూర్తి పాటం యిలావుంది: జాతీయ కాంగ్రెసు నిబంధనావళిలోని 4/ (బి) (3) అంశం ప్రకారం కాంగ్రెసువారు అల్కహాలు సంబంధమైన పాలసీయాలను త్రాగరాదన్న ఆదేశం వున్నది. భారత రాజ్యాంగంలో కూడా మత్తు కలిగించే పానీయాలు మద్యం వైద్యం కోసం తప్ప యితరత్రా త్రాగరాదన్న లంక్షణ వున్నది కాని అయినప్పటికి ప్రొహిబిషన్‌నుంచి దూరంగా పోయిన వైనమే ఎక్కువగా కానవస్తున్నందులకు ఎ. ఐ. సి. సి. ఎంతగానో సంతాపం చెందుతున్నది.

ప్రజలలో కూలీలకు, హరిజనులకు మొదలగు వారికి దైనందిన జీవిత సౌకర్యాల పరిస్థితులు మద్యపానం సురువుగా వారికి దొరుకుతూ వున్నంత కాలం బాగుపడవు అని వారి కుటుంబాలకు అందవలసిన వారి జీవిత భత్యాలు యీ మద్యం వారిలో అలవాటును పెంపొందించి వారి కుటుంబాలకు కాకుండా వారి భత్యాలను దుర్వినియోగం చేస్తున్నంత కాలం పేదిరి జనుల జీవితం బాగుపడదని ఎ. ఐ. సి. సి. పూర్తిగా నమ్ముతున్నది.

అందుచే ఎ. ఐ. సి. సి. ప్రజల తీర్మానిస్తున్నది అనగా (ఎ) అన్ని రాష్ట్రాలు ముఖ్యముగా కాంగ్రెస్ రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రొహిబిషన్ అమలుకు కృషి చేయాలి. కాలపరిమితం రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలసి అక్టోబర్ 2, 1969 నుంచి ప్రారంభించి 7 సం. లలో మద్యనిషేధం అమలుచేసే కార్యక్రమాన్ని రూపొందించాలి.

(బి) కాంగ్రెసు సభ్యులెవ్వరూ కూడా ప్రొహిబిషన్ విధానానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదు. (సి) కాంగ్రెసు వారంతా చురుకుగా మద్యపాన నిషేధ విధానాన్ని కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ప్రోత్సహించాలి.

ఎ. ఐ. సి. సి. పట్ల సభ్యుల నిర్లక్ష్యం

797 మందిలోను 309 మంది మాత్రం హాజరు

ఖమ్మం నగర, నవంబరు 6: మద్యపాననిషేధం గురించి తీవ్ర ప్రచారం జరిగి నప్పటికీ, ఇక్కడ జరుగుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి మొత్తం 797 మంది సభ్యులలోనికి 309 మంది మాత్రం వచ్చారు.

కేరళ, బొంబాయి ప్రదేశ నిధులు ఎక్కువ మంది వచ్చారు. కేరళ నుంచి 25 మందిలోను 23గురు, బొంబాయినుంచి 10 మందిలోను తొమ్మిదుగురు వచ్చారు. ఉత్తరప్రదేశ్‌వారు లోగా సమావేశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. మొత్తం 115 మంది ప్రతినిధులలోను పదుగురు మాత్రం హాజరయ్యారు. యు. పి. నుంచి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ సి. బి. గుప్తనుమినహా సీనియర్ నాయకులెవ్వరూ రాలేదు.

ఢిల్లీనుంచి ఏడుగురులోను ఒక్కరు మాత్రం వచ్చారు. పాండిచేరి నుంచి ఎవ్వరూ రాలేదు.

ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన సభ్యుల సంఖ్య యీ విధంగా ఉంది. ఆంధ్ర 26 (మొత్తం సభ్యులసంఖ్య 51), అస్సాం 6(22) బీహార్ 27(73), గుజరాత్ 20 (29), హిమాచలప్రదేశ్ 4 (7), కాశ్మీర్ 4 (9), మధ్యప్రదేశ్ 17(42), మహారాష్ట్ర 39 (55), మైసూరు 20(26), పంజాబ్ 5 (20), రాజస్థాన్ 7(32), మద్రాసు 22 (49), త్రిపుర 1(7), ఒరిస్సా 3 (24), పశ్చిమబెంగాల్ 10 (57), గోవా 6 (6), మణిపూర్ 5(6), చండీగఢ్ 1(2).

నామినేట్ చేయబడిన కోఆప్ట్‌చేసుకోబడిన సభ్యులు కూడా ఎ. ఐ. సి. సి. పట్ల ఆసక్తి చూపలేదు. మొత్తం 98 మందిలోను 35 గురు మాత్రం హాజరయ్యారు. పార్లమెంటులోగల ఎ. ఐ. సి. సి. సభ్యులు 15మందిలోను 8 మంది మాత్రం వచ్చారు.

"కేంద్రంతో వైరానికి కొన్ని కాంగ్రెసేతర రాష్ట్రాల కృషి"

ఇందిరా గాంధి నిశిత విమర్శ: రాష్ట్రాలకు సర్వదా తమ సహాయం వుంటుందని హామీ

కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న కొన్ని రాష్ట్రాలు కేంద్రంతో ముఖాముఖి పోరాటం చెయ్యాలనే ప్రయత్నం కనబరచాలని కల్పించుకుని మరీ చేస్తున్నాయని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నిప్పులు చెరిగారు అన్నారు.

ఇక్కడ బహిరంగసభలో ప్రసంగిస్తూ "కేంద్రం యెప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయ సహకారాలందించాలనే అనుకుంటుందని అని కాని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దాన్ని తిరస్కరిస్తే చేయగలిగేది ఏమీ లేదు అని అన్నారు.

అయితే ఒక వెంట రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయ సహకారాలు అందజేస్తూనే కేంద్ర రాష్ట్ర ప్రజలుహక్కులను, రాష్ట్రంలోని ముఖ్యమైన కార్యాలయాలను యితర కట్టడాలను బెదిరింపులనుంచి, వాటి ప్రమాదంనుంచి పరిరక్షించాల్సికూడా వుంటుందని ఆమెహెచ్చరించారు. ఆమె కేరళ రాష్ట్ర ప్రభుత్వ వైఖరినే యిక్కడ ప్రస్తావించారని వేరే చెప్పనక్కరలేదు. "కేంద్రం కాంగ్రెసు ముఖ్యమంత్రులలోకూడా కొన్ని అభిప్రాయ భేదాలు కలిగి వుండలేక పోలేదు"ని ఆమె యీ సందర్భంలోనే చెపుతూ వీటిని చర్చించి అందరికీ సచ్చే పరిష్కారాన్ని చేసుకుంటున్నామని, వైరాన్ని, దెబ్బలాటను సాగించటంలేదని ఆమె అన్నారు.

"ఈ కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాల పతనానికి కేంద్రం సహకారం అందజేయక పోవటం కారణంకాదు. ఆ ప్రభుత్వాలు కేవలం వారిలో స్వభావ సిద్ధంగావున్న లోపాలు అంతరంగిక వైర వైషమ్యాలు నీటికారణంగానే పడిపోయాయని ప్రధాని ఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య సమాజంలో అభిప్రాయ భేదాలు ఉప్పకుండా వుండవి. అద్వారా పరిశ్రామిక ప్రగతి సాధ్యమవ్వాలి కాని యీ వ్యతిరేక భావాలు దేశ సమైక్యతకు రాజకీయ స్వేచ్ఛకు భంగకరాలు కారాదు అని ఆమె అన్నారు.

"గోవాకు అన్ని రకాల సహాయం కేంద్రం అందజేయగలదని సూర్యగోవా లేవు అభివృద్ధికి యే నాడో నిర్ణయించుకోటం జరిగిందని ప్రధానమంత్రి యిందిరాగాంధి స్పష్టం చేశారు.

పరోక్ష సహాయం విషయం ప్రస్తావించి శ్రీమతి గాంధి అది పొందటంలో గల కష్టనష్టాలను వివరిస్తూ సుమారు మన రాష్ట్రాలు నిలబడే ప్రయత్నం చేయాలి. ముఖ్యమైన వస్తువులలో స్వావలంబన అవలంబించాలి" అన్నారు. పేదవారికి గొప్పవారికిమధ్యగల అగాధాన్ని బాగా దిద్దడి చేయాలని అందరికీ అవకాశాలు సమంగా యివ్వాలని అన్నారు.

అందరు పూర్వం అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ గోవా ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని అన్నారు.

పోర్చుగీసు ప్రభుత్వం విధేయత పాటించక్కడ జైలులో మగ్గుతున్న భారతీయ దేశ భక్తులను వదిలి పెస్తామని అనించాము.

ప్రధానమంత్రి ఇందిరాగాంధి పేదాతత్వాలను పరిపాలనా పాలసీలను ప్రకటించారు శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ ఆమెకు మద్దతు యివ్వవలసిందిగా కోరారు. ప్రధానమంత్రి తండ్రి పోరాటంలోనున్నయిని ఆమె దేశాన్ని ప్రగతి పథంలో నడుపగం దీకరి అని అంటూ "నేను కూడా వుంటాను మా ఆవిడ మాకే వెంటూ వుంటూ" అని చలోక్తిగాను అన్నారు.

అమెరికా అధ్యక్ష పదవి ఎన్నికలు

మమ్మురంగా పోలింగ్: హంఫ్రీ, నిక్సన్‌ల మధ్య తీవ్రమైన పోటీ

వాషింగ్టన్, నవంబరు 6: అంతర్జాతీయ రంగంలో యుద్ధంలోను, దేశంలోని అల్లకల్లోల పరిస్థితులతోను ఆందోళన కరంగా వున్న అమెరికా ఎన్నికలలో వోటర్లు నిన్నటంతా చాలా చురుకుగా పోలింగ్‌లో పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి.

దేశ వ్యాప్తంగా వాతావరణం బాగానే వుంటుందన్న సూచనలు మొదటే ప్రకటించబడటం చేత పోయిన సారి రికార్డు అయిన 71 మిలియన్ల వోటర్ల సంఖ్య కన్నా ఎక్కువ మందే వోటు చేయవచ్చునికూడా తోస్తున్నారు. టూర్బుకోస్తా అంతటా మొట్టమొదట వోటింగ్ ప్రారంభమైందని పోడవైన క్యూలు ఉన్న పోలింగ్‌బూత్‌లోనూ కనపడ్డాయి. న్యూయార్క్‌నగరంలో వోటర్లు పెద్దతాదులోనే రాగలరని తొలిసమాచారం అందినా వినేది.

దేశంలోని తీరు తెన్నులకు "సూచి"గా పేర్కొనదగ్గ కన్నెక్టికట్ రాష్ట్రంలో స్టామ్ ఫోర్డ్ ప్రాంతంలో ముమ్మరంగా పోలింగ్ సాగింది. కిటకిటలాడిపోయింది. పోర్ట్‌పోర్డ్ ప్రాంతంలో కొంతతక్కువగానూ యితర చోట్ల మామూలుగానూ జరిగింది.

బ్రిడ్జ్ తాలూకాలో ఒక ప్రిసింక్ట్ అనే గ్రామంలో తొలిగంటలోనే 10 శాతం వోట్లు పోలైనాయి.

పోస్టన్‌లో డెమొక్రాటిక్ పార్టీ సెనెటర్ ఎడ్వర్డ్ కెన్నెడీ సతీసమేతంగా ప్రెడ్డువేచివచ్చి క్యూలో నించున్నారు. కొన్ని ప్రాం

విశాఖ జిల్లాలో భూగర్భ నీటి వనరులు

రు. 27 లక్షలతో సర్వే పథకం.

విశాఖపట్నం, నవంబరు 6 : విశాఖపట్నంజిల్లాలో భూగర్భ నీటి వనరుల అన్వేషణకు నిస్సృతంగా సర్వే జరుపుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పథకం మంజూరు చేసింది. ఈ సర్వే పని 1968—69 సంవత్సరం మధ్య భాగంలో ఆరంభం అవుతుంది. ఈ సర్వే నిమిత్తం ఒక సబ్ డివిజను ఏర్పాటు చేయటం జరుగుతుంది.

1968—70లో ముమ్మరమైన సర్వే ఆరంభం అవుతుంది.

డిసెంబరునుంచి ప్రాథమిక సర్వే జరుగుతుంది.

పథకం అమలుకు రు. 27 లక్షలు ఖర్చు అగునదని అంచనా. మూడేళ్లలో పథకం అమలు పూర్తి అవుతుంది.

భారతప్రభుత్వం ఈ ఖర్చులో 50 శాతం భరించగలదనీ, రాష్ట్రప్రభుత్వం 50 శాతం భరిస్తుందనీ తెలుస్తున్నది.

1968—69 కి ఖర్చు రు. 6 లక్షలు ఉంటుందని అంచనా ప్రభుత్వం అవసరమైన సిబ్బందినికూడా సమకూర్చుతుంది.

—:o:—

రంగా జన్మదినోత్సవం

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 6 : ఆంధ్రప్రదేశ్‌లోని స్వతంత్రపార్టీ బల్లా, నియోజకవర్గ, పట్టణ, గ్రామ కేంద్రాలన్నిటా శ్రీ రంగా జన్మదినోత్సవం నవంబరు 7 నుండి 14వ తేదీ దాకా జరుపవలసినదని రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆ రోజులలో దేవాలయాలు, చర్చీలు, మసీదులలో ఆయన దీర్ఘ ఆయురారోగ్యం కోసం ప్రార్థనలు జరిపాలని పూరేగింపులు, బహిరంగ సభలు జరపాలని ఆ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యవర్గ సమావేశం ఒంగోలులో రంగా భవనంలో (తాలూకా స్వతంత్రపార్టీ కార్యాలయం) 7వ తేది మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుంది. శ్రీగొలు అచ్చన్న అధ్యక్షతవహిస్తారు.

ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

(6వ పేజీ తరువాయి)

I/III మెకానికల్ ఇంజనీరింగ్

పూర్తిపరీక్షలో కృతార్థులు : 730 మాత్రమే.

ధియరీ :

గణితం—i లో కృతార్థులు : 733 41.

గణితం—ii లో కృతార్థులు : 741 మాత్రమే.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, గ్రాఫిక్ స్టాటిక్స్‌లో కృతార్థులు : 732 38 41 43

జామెట్రికల్ డ్రాయింగ్‌లో కృతార్థులు : 733 మాత్రమే.

ఇంజనీరింగ్ మెటీరియల్స్‌లో కృతార్థులు : 745 మాత్రమే.

ఎలెమెంట్స్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ—i లో కృతార్థులు : 731 మాత్రమే.

మెషిన్ డ్రాయింగ్‌లో కృతార్థులు : 733 34 35 36 37 38 39 40 41 42 43 44 45

ప్రాక్టికల్స్ :

ఫ్లూయిడ్ మెకానిక్స్‌లో కృతార్థులు : 738 43

I/III ఎలెక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

పూర్తిపరీక్షలో కృతార్థులు : 748 మాత్రమే.

ధియరీ :

గణితం—i లో కృతార్థులు : 746 47

గణితం—ii లో కృతార్థులు : 746 47

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ గ్రాఫిక్ స్టాటిక్స్‌లో కృతార్థులు : 746 51 54 56 57

జామెట్రికల్ డ్రాయింగ్‌లో కృతార్థులు: 746 47 57 58

ఇంజనీరింగ్ మెటీరియల్స్‌లో కృతార్థులు: 746 47 50 59

మెకానికల్ టెక్నాలజీ—i లో కృతార్థులు: 746 47 50 52 53 54 55

ఎలిమెంట్స్ ఆఫ్ ఎలెక్ట్రికల్ టెక్నాలజీలో కృతార్థులు : 747 50 57 58 60

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్—i లో కృతార్థులు : 746 47 53 57

ప్రాక్టికల్స్ :

ఎలెక్ట్రానిక్స్ లాబొరేటరీలో కృతార్థులు: 746 47

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ లాబొరేటరీలో కృతార్థులు : 746 47

వర్క్‌షాప్‌లో కృతార్థులు : 746 47

II/III సివిల్ ఇంజనీరింగ్

పూర్తిపరీక్షలో కృతార్థులు : 765 68

ధియరీ :

గణితం—iii లో కృతార్థులు : 766 69 77 80

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్‌లో కృతార్థులు : 761 62 64 66 69 71 73 75 76

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్—iలో కృతార్థులు : 770 మాత్రమే.

ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్‌లో కృతార్థులు : 766 77

హైడ్రాలిక్స్—i లో కృతార్థులు : 766 మాత్రమే.

సర్వేయింగ్—ii లో కృతార్థులు : 763 66 74

ఎస్టిమేటింగ్ క్వాంటిటీ సర్వేయింగ్, ఇంజనీరింగ్ ఎకనామిక్స్, అండ్ అకౌంటెన్సీలో కృతార్థులు : 766 74 79 80

ఇంజనీరింగ్ జియోలజీలో కృతార్థులు : 766 మాత్రమే.

ప్రాక్టికల్స్ :

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ (లాలోడ్) కృతార్థులు : 766 మాత్రమే.

హైడ్రాలిక్స్ లాబ్‌లో కృతార్థులు : 766 మాత్రమే.

సర్వేయింగ్‌లో కృతార్థులు : 766 మాత్రమే.

జియోలజీ లాబ్‌లో కృతార్థులు : 766 77 79

778 నెంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితం తరువాత ప్రకటిస్తారు.

II/III ఎలెక్ట్రానిక్స్, కమ్యూనికేషన్

పూర్తి పరీక్షలో కృతార్థులు: 803 మాత్రమే.

ధియరీ :

గణితం—iii లో కృతార్థులు : 804 05 09 10

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ—iiలో కృతార్థులు : 807 09

లైన్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్—iలో కృతార్థులు : 804 05

ఎలక్ట్రో మాగ్నెటిక్ థియరీలో కృతార్థులు : 804 05 11

సర్క్యూట్ థియరీలో కృతార్థులు : 804 05 09 10 12

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్—iiలో కృతార్థులు : 804 05 06 07

లైన్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్—iiలో కృతార్థులు : 804 07

ప్రాక్టికల్స్

లైన్ కమ్యూనికేషన్ లాబ్‌లో కృతార్థులు : 804 05 07

ఎలెక్ట్రికల్ లాబొరేటరీలో కృతార్థులు : 804 08

వర్క్‌షాప్‌లో కృతార్థులు : 804 05

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ లాబ్‌లో కృతార్థులు : 805 07

ఎలెక్ట్రికల్, మెకానికల్ బ్రాంచీలలో పరీక్షా ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

III/III ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

ప్రతిభతో మొదటి తరగతిలో కృతార్థులు : లేరు.

మొదటి తరగతి : 814 15

రెండవ తరగతి : 816 17 18

ధియరీ :

స్లైమ్ మూవర్స్ అండ్ వంప్స్‌లో కృతార్థులు : 813 మాత్రమే.

ఎలెక్ట్రికల్ మెజర్మెంట్స్‌లో కృతార్థులు 813 మాత్రమే.

ప్రాక్టికల్స్ :

ప్రాజెక్టు (వైవాపై)లో కృతార్థులు 813 మాత్రమే.

III/III మెకానికల్ ఇంజనీరింగ్

ప్రతిభతో మొదటి తరగతిలో కృతార్థులు : లేరు.

మొదటి తరగతి : లేరు.

రెండవ తరగతి : 819 20 21

III/III సివిల్ ఇంజనీరింగ్

ప్రతిభతో మొదటి తరగతిలో కృతార్థులు : లేరు.

మొదటి తరగతి : 841 42

రెండవ తరగతి : 839 44

837 నెంబరుగల అభ్యర్థి సర్వేయింగ్—3 (థియ) పేపర్‌లో మినహా మిగతా అన్ని సబ్జక్టులలో కృతార్థుడయ్యాడు.

840 నెంబరుగల అభ్యర్థి "ఇంగ్లీషు"లో మాత్రమే కృతార్థు డయ్యాడు.

III/III ఎలెక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

ప్రతిభతో మొదటి తరగతిలో కృతార్థులు: ఎవరూ లేరు.

మొదటి తరగతి : 824 మాత్రమే.

రెండవ తరగతి : 829 31 34 35 36

ధియరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్‌లో కృతార్థులు : 822 26 27 28

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్—iii లో కృతార్థులు : 822 26 27

రేడియో ఇంజనీరింగ్‌లో కృతార్థులు : 826 27 28

లైన్స్ ఎంటెన్నేక్, వేవ్ ప్రపాగేషన్‌లో కృతార్థులు : 827 28

ఎలెక్ట్రానిక్‌మాన్‌లో కృతార్థులు : 826 27 28

ఎలెక్ట్రెట్‌లో కృతార్థులు : 822 26

(ప్రాక్టికల్స్)

ఎలెక్ట్రానిక్ లాబొరేటరీ : 822 26 27 28

వైవాపోప్‌లో కృతార్థులు : 822 26 27 28

832 నెంబరుగల అభ్యర్థి పరీక్షా ఫలితం తరువాత ప్రకటిస్తారు.

క్రీడారంగం:

అంతర్ రైల్వే ఫుట్‌బాల్ పోటీలు

తూర్పురైల్వే జట్టుపై మద్రాస్‌జట్టు గెలుపు

హైదరాబాద్, నవంబరు 6 : ఇచ్చట జరుగుతున్న 25 వ అఖిలభారత అంతర్ రైల్వే ఫుట్‌బాల్ పోటీలో విన్న మద్రాసుకు చెందిన ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీ జట్టు తూర్పు రైల్వే జట్టుపై 2.0 స్కోరుతో నోడించి, సెమిఫైనల్స్‌కు చేరుకొన్నది.

గత సంవత్సరం ఈ పోటీలో తూర్పు రైల్వే జట్టు చాంపియన్ షిప్ గెల్చుకొన్నది.

రెండు జట్టులకు మధ్య ఇంతకు ముందు జరిగిన రెండు పోటీలు డ్రా అయినవి.

ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు రేపు ఆగ్నేయ రైల్వే జట్టుతో సెమి ఫైనల్స్ ఆడుతుంది.

దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ వాలీబాల్

మధురై, నవంబరు 6: ఇచ్చట జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయ దక్షిణ మండలం వాలీబాల్ పోటీలో మైసూరు విశ్వవిద్యాలయం కాలికట్ విశ్వవిద్యాలయాన్ని 14—16, 15—10, 15—13 స్కోరులో నోడించి సెమిఫైనల్స్ చేరుకొన్నది. సెమిఫైనల్స్‌లో మైసూరు విశ్వవిద్యాలయం మదురై విశ్వవిద్యాలయంతో ఆడవలసి వున్నది.

రైల్వేక్రికెట్: దక్షిణ మధ్యరైల్వే జట్టు ఓటమి

హైదరాబాద్, నవంబరు 6 : ఇచ్చట పంజాగుట్టలో జరుగుతున్న అంతర్ రైల్వే క్రికెట్‌పోటీ క్వార్టర్ ఫైనల్స్‌లో ఆగ్నేయరైల్వే జట్టు దక్షిణ మధ్యరైల్వే జట్టుపై ఇన్నింగ్స్ 135 పరుగుల తేడాతో నోడించింది.

ఆగ్నేయ రైల్వే జట్టులోని టూరిస్ 110 పరుగులు చేయటమేగాక, 34 పరుగులకు 8 వికెట్లు తీసుకున్నాడు.

ఆగ్నేయ రైల్వే జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 312 పరుగులు చేయగా, దక్షిణ మధ్య రైల్వే జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 62, రెండవ ఇన్నింగ్స్‌లో 115 పరుగులు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే

విజయవాడ మరియు కొల్లాపూరు లందు తప్పకుండా వాగన్ సప్లయి యేర్పాట్లు

రోజువారి రవాణా నిరోధములతో నిమిత్తంలేకుండా, విజయవాడయందున్న మరియు కొల్లాపూరునందు కోరినవారికి తప్పకుండా వాగన్ సప్లయిచేసే పద్ధతి ప్రవేశపెట్టబడినది. ఈ పథకము ననుసరించి, విజయవాడ, కొల్లాపూరులనుంచి ఇతరత్రా రవాణాకు బుక్‌చేసిన ట్రాఫిక్‌పై దక్షిణ మధ్య రైల్వేకాని మరి యే రైల్వేకాని ఎట్టి నిర్బంధములు పెట్టక వాగనులకై వచ్చు డిమాండ్లన్నియు గ్యారంటీ పద్ధతిపద కోరి రిజిస్టరుచేసికొన్న పరుస క్రమంలో సప్లయిఏర్పాటు చేయబడును. నియమితదినములందు లోడింగు ఏర్పాటుచేయుటకు వాగనుకోరుచూ, రిజిస్టరుచేసుకొన్న తరువాత, ఆ ప్రాంతమునకు నిర్ణయింపబడి యున్న మొదటి దినమునందే లేక మరునాడు వాగను సప్లయి చేయబడును.

Pub. 191/68. చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్.

ఎం. పి. రాజకీయాలు :

విధాయక్ దళ్ నిర్ణయాలు

ఖచ్చితంగా అమలుకు నిర్ణయం

ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్ ప్రకటన

భోపాల్, నవంబర్ 6: కాంగ్రెసునుంచి విడిపోయి వచ్చిన వారి భవిష్య కార్యాచరణపై చర్చించడానికి నవంబర్ 18 న జరగనున్న సమావేశంలో, తాము 'చిత్తశుద్ధితో అన్ని వాస్తవాలను అభిప్రాయాల'ను దాఖలు చేయగలమని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ నిన్న యిక్కడ చెప్పారు.

ఆ సమావేశంలో జరిగిన నిర్ణయాలను నిజాయితీతో అమలు పరచడమే తమ లక్ష్యమని ఆయన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

సంయుక్త విధాయక్ దల్ నాయకురాలు రాజమాత విజయరాజ సింధియా, కార్మిక మంత్రి పదవినుంచివైదొలగి తిరిగి కాంగ్రెస్‌లో చేరిన శ్రీ గణేశ్‌రామ్ అనంత్ మంత్రివర్గ పునర్నిర్మాణం విషయంలో ప్రస్తుతం విధాయక్‌దల్‌లో ఏర్పడిన సంక్షోభంపై తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ ఇచ్చిన ప్రకటనలు ప్రస్తావిస్తూ, ఆయన పై ప్రకటన చేశారు.

కాంగ్రెస్‌నుంచి విడిపోయినవారు తిరిగి కాంగ్రెస్‌లో చేరడంపట్ల శ్రీ మిశ్రా అభిప్రాయాలను తెలుసుకోవడంకు గత నెలలో 'పదిరోజులలో మూడుసార్లు' శ్రీ సింగ్ శ్రీ మిశ్రాను కలుసుకొన్నారని శాసనసభ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు శ్రీ గులాబ్‌చంద్ టమోట్ చేసిన ప్రకటన 'పూర్తిగా ఆధారరహిత'మని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

—:o:—

స్వామి వీరేశ్వరానందజీ 18 న విజయవాడ రాక

విజయవాడ, నవంబరు 6 : శ్రీ రామకృష్ణ నమితివారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ మఠ సేవా సంఘాల సర్వాధ్యక్షులు (బేలూరు మఠం) శ్రీమత్ స్వామి వీరేశ్వరానందజీమహారాజ 18వ తేదీ విజయవాడకు విచ్చేస్తున్నారు. వారు ఇక్కడున్న 3 రోజుల కార్యక్రమంలో ఇతర కేంద్రాలలోని శ్రీ రామకృష్ణ సేవా సంఘాల స్వామివారలుకూడా కొందరు పాల్గొంటారు. స్వామిజీ వద్ద ఉపదేశాలు పొందటానికికూడా ఈ సందర్భంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

ఆరోగ్యము

బాగుగా ఉండేలా చూచుకొనుటకు మీకు ముఖ్యమైన

విటమినులు

మరియు

ఖనిజ లవణములు

ప్రతిరోజు కావాలి...

వాటిని పొందుటకు ఒక

విమ్‌గ్రాన్

బిళ్ల మాత్రమే చాలును

దీనిలో 11 ముఖ్యమైన విటమినులు మరియు 8 ముఖ్యమైన ఖనిజ లవణములు కలవు

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది. విమ్‌గ్రాన్‌ను నేడే కొనండి !

SQUIBB SARABHAI CHEMICALS ®రజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

చైనా అనుకూల నాగవిద్రోహి వర్గంలో గంద్రగోళం

ప్రత్యర్థులైన కైటో వర్గంవారిచే ఇద్దరు అధినాయకుల అపహరణ ఫలితం

కొహిమా, నవంబరు 6 : తనకు తానై ప్రవాసంలో ఉన్న ఎ. జడ్. ఫిజో నాయకత్వాన నాగవిద్రోహులలో పని చేస్తున్న చైనాతో అనుకూలవర్గం తాలూకు ఇద్దరు అధినాయకులు అపహరించబడటంతో, ఆ వర్గంలో కలవరం వ్యాపించిందని చెడిమా సమీపంలోని దాని ప్రధాన కార్యాలయం నుంచి అందిన సమాచారం తెల్పుతోంది.

ఒకనాటి "ఫెడరల్ ప్రభుత్వ" "అధ్యక్షుడు" మెసీయును, "హోమ్‌మంత్రి" రామ్‌యోను, ప్రత్యర్థులైన "కైటోవర్గం" అనుయాయులు విచిత్రంగా అపహరించుకొని పోవడంతో, చైనా అనుకూలవర్గంలోనివారు గంద్రగోళంలో పడిపోయారు.

అధికారవ్యవస్థ కొనసాగుతున్నదనిపించుకొనడానికి ద్వితీయశ్రేణి నాయకుణ్ణి ఒకరిని "అధ్యక్షుడు"గా నియోగించుకు చెడిమాలో ఒక ప్రయత్నం జరిగిందనీ, అయితే దరిమిలా ఆ ప్రయత్నం ఎందువల్లనో విరమించబడిందనీ అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

అపహరించబడిన చైనా అనుకూలవర్గం నాయకులు, ఆదిలో వెలువడిన వార్తలకు విభిన్నంగా ఇంతవరకు నాగసమస్యపై తమ తీవ్రవాదాన్ని విడనాడ లేదని విశ్వసనీయంగా తెలిసింది. నాగాలాండ్ సార్వభౌమాధికారం కల స్వతంత్ర రాజ్యంగా ఉండాలనీ, కమ్యూనిస్టు చైనాతో సౌభ్రాతృత్వం నెరపాలనీ వారు ఇంకా కలలు కంటూనే ఉన్నారు.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

అమ్మకపు నోటీసు

ఈ క్రింద వివరించబడిన మా యంత్ర పరికరములు విశాఖపట్నం రేవు ఆవరణలో 1968 డిసెంబరు 2 వ తేదీన విక్రయించబడును. యంత్ర పరికరముల వివరములు మరియు తొలిపాట మొత్తము కూడా యీ క్రింద తెలుపబడి యున్నవి.

అయిటం నెంబరు	వివరములు	సంఖ్య	తొలిపాట మొత్తం
			రు.
I. (1)	టారెయిన్ మాడల్ క్రాల్ క్రేన్	1.	2,66,900
(2)	మోటో టారెయిన్ క్రేన్‌లు (i) నెం. 3		1,54,670
	(ii) నెం. 4		2,20,850
	(iii) నెం. 5	5	1,98,850
	(iv) నెం. 6		2,20,950
	(v) నెం. 7		2,20,950
(3)	నైట్ మాడల్ డీజెల్ డంపర్లు	6 ఒక్కొక్కటి	24,120
(4)	బ్యాక్ బ్రూట్ ఏర్ కంప్రెసర్లు 600 సి ఎఫ్ ఎం (i) నెం. 4	2	83,200
	(ii)		74,900

ఈ యంత్ర పరికరములను కొనుగోలు చేయదలచినవారు, వాటిని ఆఫీసు పనివేళలో రేవునందు తనిఖీ చేసికొనవచ్చును. వేలంలో పాట పాడదలచినవారు 28-11-68 తేదీనగాని అంతకు ముందుగాగాని, రు. 20,000/—లను ఎఫ్. ఎ & సి. సి. ఓ. వద్ద డిపాజిటు చేయవలెను. అట్లు చెల్లించిన డిపాజిట్ మొత్తము, విజయవంతమైన పాటదారు లెక్కకు జమకట్టబడును. విజయము పొందని పాటదార్ల డిపాజిట్లు వెంటనే తిరిగి జమ యివ్వబడును. విజయము పొందిన పాటదారు చెల్లించిన మొత్తమును తన పాట తరువాత మరియు ఆ విషయం తెలియజేసిన తరువాత ఒక వారములోగా చెల్లించవలెను. పూర్తి మొత్తము చెల్లించినదీలట విజయముపొందిన పాటదారు యంత్ర పరికరములను తీసికొని పోవలెను. వేలంపాట లేదీకి దరిమిలా ఒక వారంలోగా విజయము పొందిన పాటదారులు మొత్తమును చెల్లించి, పోర్టు ప్రాంతమునుండి యంత్ర పరికరములను తీసికొని పోకున్నయెడల, యీ యంత్ర పరికరములను మరియు, విజయము పొందిన పాటదారుని కష్ట నష్టములు మరియు బాధ్యతకులోబడి మరల వేలం వేయబడును. ఇట్టి రెండవ వేలములో పోర్టు అధికారులకు యెట్టి నష్టము సంభవించినా, దానిని పోర్టు అధికారులకు, విజయము పొందిన పాటదారు చెల్లించవలెను. అయితే II గా యీ క్రింద చూపబడిన యంత్ర పరికరములు మెసర్స్ స్టీల్ స్ట్రీట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి స్వాధీనంలో చట్టవిరుద్ధముగా అనధికారముగా వుంటూన్నవి. పోర్టుకు రావలసిన మొత్తమును రాబట్టుటకు, అయిటము I లోని యంత్రముల పాట మొత్తం సరిపోకున్నయెడల యీ క్రిందివానికూడా తరువాత విక్రయించబడును.

అయిటము నెంబరు	వివరము	సంఖ్య
II. 1.	వెల్డింగ్ జనరేటర్ సెట్లు	4 నెంబర్లు
2.	లిటిల్ జయంట్ క్రేన్	1 "
3.	మోటో టారెయిన్ క్రేన్	1 "
4.	బ్యాటాక్స్ బకెట్లు	16 "
5.	లోకో పైపు థ్రెడింగ్ మెషను	1 "
6.	నైట్ మాడల్ డీజెల్ డంపర్లు	4 "
7.	లూబ్రికేటింగ్ అప్షట్ ఫిట్	1 "
8.	జాన్ డీరీ ట్రాక్టర్స్	4 "
9.	పైలింగ్ పరికరములు	2 "
10.	రాక్ క్రషర్లు	2 "

హెచ్. సాంబమూర్తి,
చైర్మన్,
విశాఖపట్నం పోర్టు ట్రస్టు.

గమనిక : స్టీల్ స్ట్రీట్ ప్రైవేట్ లిమిటెడ్‌వారు హైకోర్టుకు సరికాని విన్నపములు చేసికొని, వారు హైకోర్టులో దాఖలుచేసిన ఒక అప్పీలు పిటిషన్ యందు, పై యంత్రములను పోర్టుకు సెక్యూరిటీగా వుంచుటకు అంగీకరించియున్నారు. పై వివరములకు తాము దాఖలుచేయవలసియున్న కౌంటర్‌లో విశదీకరించ వలసినదిగా పోర్టు ట్రస్టు, హైదరాబాద్ నందలి తమ అడ్వకేటునకు దేశములు పంపవలసియున్నారు. మెసర్స్ స్టీల్ స్ట్రీట్ ప్రైవేట్ లిమిటెడ్‌వారు అక్రమముగా స్వాధీనంలోనున్న మెషినరీతో సహా పైన తెలిసిన యావత్తు యంత్రపరికరములు విశాఖపట్నం పోర్టుట్రస్టువారి స్వంత ఆస్తులై యున్నవి.

హైవే డ్రైవర్ ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి వేడెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువసార్లు రీట్రేడ్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

గంటల పంచాంగం

శ్రీ శ్రీకరనామ సం. కార్తీక బ. విదియ 1968 సం. నవంబరు 7 గురువారం. గురు: విదియ: వ. 2.29, రోహిణి: తె. 4.1, వర్జ్యం: రా. 9.8 మొదలు 10.56 వరకు.

1968 సం. నవంబరు 8 శుక్రవారం శుక్ర: తదియ: సా. 5.0, మృగశిర: పూర్తి, వర్జ్యం: వ. 12.25 మొదలు 2.13 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరయలము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము

శ్రీ శ్రీకరనామ సం. కార్తీక బ. విదియ గురువారం

మద్యనిషేధం వ్యవహారం

—:o:—

దేశం బహుముఖకాల సమస్యలను ఎదుర్కొంటూ ఉంటే ఇప్పుడు కాంగ్రెసువారికి మద్యనిషేధం విషయం గట్టిగా ఎట్టి మార్గాన్ని అనుసరించడమను విషయంగురించి చర్చించడంకోసం ప్రత్యేకం అఖిలభారత కాంగ్రెసుసంఘం సమావేశం జరిపించాలని దాదాపు 100 మంది ఏ.ఐ.సి.సి. సభ్యులు కోరారు. ఆ కోరికి ప్రకారం వనాజిలో ఆ సమావేశం జరగడం, అక్కడి ఈ విషయమై తీర్జన భర్జనలు జరిగి చివరకు ఆ అఖిలభారత కార్యకర్తల కాంగ్రెసుసంఘం కార్యవర్గం పరిధిలో సమా ఒక తీర్మానాన్ని ఆమోదించడం మొదలైనవి జరిగిపోయినాయి.

అయితే ఇందువల్ల ఈ మద్యనిషేధం సమస్య పరిష్కారం అయిందా అంటే; అదే తీర్మానం చేసినవారికి తెలియాలి; తర్వాతి దేవుడికి తెలియాలి. కాని, వనాజిలో జరిగిన చర్చలను బట్టి చూస్తే కాంగ్రెసువారిలోనే ఈ విషయంపై ఏకాభిప్రాయం లేదు. అస్పష్ట అనుకూలురు, ప్రతికూలురు, ఉదాసీనులు అంతా ఉన్నారు. శ్రీమద్బహ్మాణ్యం కార్యవర్గం నిర్ణయాన్ని సవరణకు తెచ్చిన సందర్భంలో సభ చాలా సల్పసల్పగా ఉన్నదని చెప్పబడుతున్నది. దీన్నిబట్టి ఈ మద్యనిషేధ కార్యక్రమం పట్ల కాంగ్రెసువారిలో వేరు వేరు అభిప్రాయాలు గలవారు ఉండటమేగాక, ఈ విధానాన్ని గురించిన శ్రద్ధకూడా అస్పష్టమైనదిగా లేదని విశదం అవుతున్నది.

మద్యనిషేధం వద్దని ఎవ్వరూ అనరు. కాని దాన్ని ఎట్లా అమలు పరచాలి; ఎప్పుడు అమలు పరచాలి అన్న సమస్యలు రెండు ఉన్నాయి. అంతేగాక, ఆ మద్యనిషేధం సుష్ఠుగా అమలు జరగాలి అంటే ఏమేమి పనులు చెయ్యవలసి ఉన్నదీ గూడా తిక్కన పార్టీల సంగతి ఎట్లా ఉన్నా, కాంగ్రెసుపార్టీ వారు ఆలోచించుకొని నిశ్చయించుకోవలసి ఉంది.

ఈ మద్యనిషేధం వ్యవహారంపై చర్చలో వనాజిలో ఒక కాంగ్రెసు సభ్యుడు అన్నట్లు దాదాపు 20 సంవత్సరాలపాటు దేశంపై ఏకచ్ఛత్రమైన అధికారాన్ని చలాయించి కూడా కాంగ్రెసు అంతగా ఏమీ చెయ్యలేకపోయింది. మద్యనిషేధ అమలు జరుగుతున్న చోట్ల దొంగసారా కాపడాలు, బట్టీలు అధికం అయినాయి. కొంతమంది పరిశీలకులు భావిస్తున్న దాన్నిబట్టి ఈ "దొంగసారావారు" మద్యనిషేధాన్ని అధికంగా వాంఛిస్తున్నట్లు గూడా తెలియవస్తున్నది. పరిస్థితి ఇట్లుండేప్పుడు, ఈ పరిస్థితిని తిట్టుకొండిం ట్లా, ఈ అజ్ఞాత సైకేయమార్గాన్ని నిర్వహించడం ఎట్లా అన్న ప్రశ్న వచ్చినప్పుడు ఈ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్రాలు అన్ని, ఆ శాసనంలో ఉన్న బిగువును సడలిస్తూ అవి ఒక మార్గాన్ని అనుసరించడం ప్రారంభించాయి. ఇందుమూలంగా మద్యనిషేధం విఫలమైందని అనుకోవడం కన్నా, అందుకు అనుగుణమైన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని, అందువల్ల నే ఈ వ్యవహారంలో ఇంతకీటాటు పడవలసి వస్తున్నదని చెప్పవలసి ఉంటుంది.

ఈమద్యనిషేధంజు సంలాగా వ్యభిచారంలాగా ఒక విధమైన వ్యసనంగనుక ఆ వ్యసనాన్ని నిరోధించేవిధంగా ఎనుటిసానిఆలో చేయడం ప్రభుత్వ శక్తితో దానిని నిరోధించి వచ్చునను కోవడం తప్పు మా నిర్ణయాన్ని అనుసరించడమను విధి ప్రహించవలసి గూడా ఉన్నది. ఒకసారి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ రకమైన సమస్యలో ఒకభాగాన్ని గురించి చక్కగా మాట్లాడారు. అంతేగాక పూర్వతరం వారికి క్రొత్త తరంవారికి ఉన్న అంతరం విషయంగూడా ఆయన ప్రస్తావించి, ఈ తరానికి ఈ మద్యనిషేధం వ్యవహారాన్ని గురించి చెప్పవలసి తేలికగా వదిలివేశారు

పూర్వతరం నాటికి కొన్ని ఆచారాలు, కొన్ని కట్టడులు నిలిచిఉన్నాయి. ఆ కట్టడులు చేసిన వారియందు పన్నవలసింది. ఇప్పటి తరం ఆ కట్టడులను, ఆ కట్టడులు చేసినవారిని గూడా నిలదీసి ప్రశ్నిస్తున్నది. ఒకరకమైన తిరుగుబాటు లక్షణం ఈ తరంలో గోచరిస్తున్నది. ఈ లక్షణాన్ని మామూలు పద్ధతులతో అర్థచెప్పిన మార్గానికి తీసుకురావడం సాధ్యమా? లేక కొత్త పద్ధతులు, కొత్త ఆలోచనలు అవసరమా అన్న విషయాన్ని గురించి మీమాంస జరగవలసి ఉండగా, కాంగ్రెసు కార్యవర్గం ఏమి, అఖిలభారత కాంగ్రెసు సంఘం వారేమి వాచా వైదగ్ధిని వెలయించి, అసలు విషయాలను వదలిపెట్టడం కిష్టంగా గోచరిస్తున్నది.

ఈ చర్చ జరిగిన పద్ధతిలో అసలు సమస్య ప్రధానంగాక, నాయకత్వంపై విమర్శ ప్రధానం అయి కనిపించి విషయాన్ని గూడా ఇప్పుడు గమనించవలసి ఉంది. మద్యనిషేధ వ్యవహారంలో ఒక మద్యనిషేధ విషయమేగాక. కొంత రాజకీయం గూడా లేకపోలేదని అనిపిస్తుంది

నిజంగా ఈ విషయాన్ని గురించి శ్రద్ధగా ఆలోచన జరపాలి అంటే, కాంగ్రెసువారేమి, ఇంకా ఇతరులేమి, మతనాయకులను సంఘసేవా సంస్థల ప్రతినిధులను, ఇతర సంఘసేవకులను సమావేశపరచి, వారితోగూడా కలిసి ఈ వ్యవహారాన్ని గురించి ఆలోచించవలసిఉంటుంది. ఎందుచేతనంటే, జనాన్ని వారు అంచనాకోసే పద్ధతి వేరు; రాజకీయ నాయకులు వీక్షించే పద్ధతి వేరు. మహాత్మాగాంధీలో ఈ రెండు లక్షణాలున్నూ ఉన్నతి స్థితి పొందినప్పుడు కారణంచేత, ఆయన జనాన్ని చెప్పినట్లు వినిపించగలిగారు. ఇప్పుడు ఇట్టి ఒకవ్యక్తి కొరవడిజంవల్ల ఈ చర్చలు అసమగ్రమూ, సందిగ్ధమూ అయి తేలిపోయాయి.

కాంగ్రెసు వారు ఉన్నారంటే ఇప్పుడు దేశంలో వారి ఏకచ్ఛత్రాధిపత్య ప్రభావం తగ్గిపోయింది. అందుచేతనే వారి తీర్మానంలో కాంగ్రెసు ముఖ్యమంత్రులతో అన్న ప్రస్తావన ఏర్పడిపోయింది. అస్పష్ట కూడా ఆ ముఖ్యమంత్రుల భావాలు ఎట్లా ఉంటాయోనన్న సందిగ్ధస్థితి గూడా ఉన్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగంవల్ల వ్యక్తం అవుతున్నది. తక్కిన పార్టీలు, ఆ పార్టీలక్రిందఉన్న రాష్ట్రాలు విషయం అభ్యర్థన మాత్రస్థితికి వచ్చింది. ఇట్లా గూడా ఈ ఆలోచన, ఈ తీర్మానం చేసిన పద్ధతికి సమగ్రత, పూర్ణస్థితి కొరవడి ఉన్నాయనే చెప్పవలసి ఉంది.

మద్యనిషేధాన్ని కాంగ్రెసువారు నిజంగా వాంఛిస్తే, దాన్ని వారు పార్టీ సమస్యగా గాక, సకలమైన సమస్యగా తీర్చి, అన్ని రాజకీయపక్షాలనేగాక, దేశంలో వివిధ వర్గాలనుగూడా సమావేశపరచి ఈ ఉద్యమానికి ఒక విస్తృతిని, రాజకీయాలకు అతీతత్వాన్ని సాధించవలసి ఉంటుంది.

మద్రాసుకు అన్నాదురై పునరాగమనం

విమానాశ్రయంలో ఘనస్వాగతం

మద్రాసు, నవంబర్ 6.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్ అన్నాదురై నేటి ఉదయం ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానంలో యిక్కడికు వచ్చారు. ఆయనకు విమానాశ్రయంలో ఘన స్వాగత మివ్వబడింది.

కంటువాళంలో పుట్టినరుపునకు న్యూయార్క్‌లో శస్త్రచికిత్స జరిగినందున కొంత అలసిపోయి, కనిపిస్తున్నప్పటికీ, శ్రీ అన్నాదురై ఆరోగ్యంగానే కనిపించారు.

విమానాశ్రయంలో కిక్కిరిసిపోయిన ఆరువేలమంది ప్రజానీకమూహం, బొంబాయి నుంచి ఆయనను తీసుకొని వచ్చిన కాలవర్ విమానం గాంగ్‌పేర్డ రాష్ట్ర గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్, ఆయనభార్య ఆయనను స్వాగతమిచ్చినప్పుడు, 'వణ్గాదురై' (అన్నాదురై వర్ధిల్లాలి) అంటూ చేసిన నినాదాలతో దిక్కులు పిక్కటిల్లిపోయాయి.

తమ మంత్రివర్గ సహచరులు, మిత్రులు సమర్పించిన పూలమాలలను శ్రీ అన్నాదురై హర్షధ్వనులతో స్వీకరించారు. విమానాశ్రయానికి విచ్చేసిన వారిలో దవుత్య ప్రముఖులు, సైనిక, పౌరుల అధికారులు కూడా వున్నారు.

రాత్రి కురిసిన వానకు కాస్తంతమైనప్పటి విమానాశ్రయపుటాటవద్ద రంగుల చత్రంతో ప్రత్యేకపరచబడిన అలంకృతమైన టాపులేని జీప్ నిలిచి వున్నది. శ్రీ అన్నాదురై అందులో ఎక్కి నెమ్మదిగా వెళ్ళుతూ వాహనాలు రాగా, అక్కడనుంచి తమ నివాసానికి బయలుదేరారు. విమానాశ్రయంనుంచి, ఆయన నివాసంవరకుగల బాట ఆర్చీలతో అలంకరించబడింది. వేలాది ప్రజానీకం నేటి తెల్లవారుజామునుంచి శ్రీ అన్నాదురైని చూడడం కోసం ఆ బాట పొడుపక్కల బారులుతీరి నిలిచారు.

విదేశాలలోవున్న శ్రీమతి సత్యవాణిముత్తు మినహా ఆయన మంత్రివర్గ సహచరులందరూ విమానాశ్రయానికి వచ్చారు. గుంపులను అదుపు చేయడంకోసం విమానాశ్రయంవద్ద, పరిసర ప్రాంతాలలోను వెయ్యిమందికిపైగా పోలీసులను నియోగించడం జరిగింది.

శ్రీ అన్నాదురై గత ఎనిమిది వారాలుగా విదేశాలలో వున్నారు. సెప్టెంబరు 16 వ తేదీన న్యూయార్క్‌లో డాక్టర్ ముల్లర్ ఆయనకు శస్త్రచికిత్సచేసి, కంటవాళంలో మూడు అంగుళాల భాగాన్ని తొలగించి వేశారు. శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని చెప్పబడింది.

శ్రీ అన్నాదురై న్యూయార్క్‌నుంచి తిరిగి వస్తూ లండన్‌లో రెండు రోజులపాటు ఆగారు. అక్కడనుంచి ఆయన ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన కారవెల్ విమానంలో నేటి ఉదయం బొంబాయి వచ్చారు. అక్కడనుంచి బయలుదేరి నేటి ఉదయం 8—25 గంటలకు మద్రాసు చేరుకున్నారు.

శ్రీ అన్నాదురై వెంట ఆయనభార్య, దత్తకుమారుడు, పార్లమెంటు సభ్యులు శ్రీ ఇరా చెజియన్, శ్రీ రాజారామ్ ఉన్నారు.

మంత్రివర్గ విస్తరణ సమస్య

శ్రీ అన్నాదురై తమ నివాసంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కనీసం మూడు నెలలపాటు పూర్తి విశ్రాంతి తైకొనాలని తనకు శస్త్రచికిత్స చేసిన డాక్టర్ మిల్లర్ సలహా యిచ్చారని చెప్పారు.

ఈ కారణంగా మంత్రివర్గాన్ని విస్తరించడానికి నిర్ణయించుకున్నారా అనగా, "తమిళనాడు రాజకీయాలకు పూర్తిగా దూరంగా వున్నానని, తేటపడింది. తమిళ రాజకీయవారి చర్యలవలన ఆయన బాధపడ్డారు.

ఆగస్టు ఎలా వుంది అని అడగ్గా, తాను బాగానే వున్నానని ఆయన తెలిపారు. నేటి సాయంత్రం ప్రజల కొరకు సందేశమిస్తానని ఆయన అన్నారు.

ఆయన తమ నివాసానికి వచ్చినప్పుడు, ఆయన కోలుకున్నదుకా హర్షం సంప్రదాయ పద్ధతిలో 'హారతి'లో స్వాగతమిచ్చారు.

పైడిగం ప్రాజెక్టు

(నిన్న సిబి తిరువాయి)

కారణంగా పూర్తిగా మునిగిపోయాయి. సరిగా బకటిన్నర కోట్ల రూపాయల ఎలుగై న జీడిపప్పు వ్యాపారం ఇక్కడ జరుగుతుంది. దీనివల్ల విదేశీ వారాలు కూడా లభిస్తున్నవి. మిగిలిపున్న కొబ్బరి మొక్కలవల్ల ఎనిమిది సంవత్సరాలవరకు దిగుబడి ఏమీ వుండదు. భారీ వర్షాల కారణంగా సోంపేట, ఇచ్చాపురం తాలూకాలకు అయిదు రోజుల పాటు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

దాదాపు తరలైనుంచి, దక్షిణాన్ని ఎకరాలకు విస్తరించివున్న పరి పొలాలు నీట మునిగిపోయివున్నాయి. చాలా భాగం పొలాలు ఇసుకమేటవేసిపోయాయి.

తుఫాను కారణంగా కనీసం పదివేల గుడిసెలు నేలమట్టమైనాయి. బెస్తవారి పడవలు, చేపల పట్టడానికి ఉపయోగించే తెప్పలు కొట్టుకుపోవడంతో బెస్తవారికి అందరికన్నా ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇలాంటి తెప్పలు కొద్ది బెస్త కుటుంబాల సమిష్టి ఆస్తిగా వుంటున్నాయి.

నవుడాలోను, ఇతర ప్రాంతాలలోను పైన్నూర్కులు భవనాలు ధ్వంసమైపోయాయి. కొన్ని ప్రాంతాలలో ఇప్పటికీ నీరు బాగా నిలిచివుంది.

తోటలు కోల్పోయిన వారికి ఏడువందల రూపాయలు అంతకు మించి ఋణాలివ్వాలని, కొబ్బరి, జీడి తోటలకు మరి కొద్ది సంవత్సరాలవరకు పూర్తి శిస్తు రెమిషన్ ఇవ్వాలని శ్రీ రాజగోపాలరావు కలెక్టర్‌ను కోరారు. తుఫాను బీభత్సానికి గురికాని సమితుల నిధులను ఇటు మళ్ళించకుండా, నేరుగా గ్రాంట్లకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరవలసిందని కూడా ఆయన కోరారు.

బాధితులకు సహాయం లభించాలంటే కలెక్టర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి ఆశిస్తున్నారని శ్రీ రాజగోపాలరావు తెలిపారు. తుఫాను బీభత్సం కారణంగా ఆరేడు లక్షలమందికిపైగా ప్రజలు నిర్వాసులైపోయారని, ప్రభుత్వ రిజర్వు లడవులనుంచి ఉచితంగా కలప తీసుకొనడానికి బెస్తవారికి అనుమతి ఇవ్వాలని ఆయన అన్నారు.

గత నెలరోజులలోను రెండు తదియలు శికాకుళంకు తుఫాను తాకిడి తగిలిందని ప్రభుత్వం గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు నాలుగు సంవత్సరాల పాటు ఇక్కడివారు దుర్భిక్షంతో బాధపడ్డారన్నారు.

పైడిగం ప్రాజెక్టు పునర్నిర్మాణానికి కాలువ మరమ్మత్తులకు ప్రభుత్వం వెంటనే ఒక పి. డబ్ల్యు. డి. డివిజన్‌ను నియమించాలని దానివల్ల కనీసం రాబోయే పంటలకైనా సహాయం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాబోయే పైర్ల నిమిత్తం ఉచితంగా అధికాలుబడి విత్తనాలు, ఎరువుల ప్రభుత్వం సప్లయి చేయాలని ఆయన కోరారు. విద్యుత్సరాల వ్యవస్థ దెబ్బతిని పరిరోజులైనప్పటికీ మరమ్మత్తు చేయలేదన్నారు. విద్యుచ్ఛక్తి సప్లయి పునరుద్ధరణ కార్యక్రమం త్వరితం చేయాలన్నారు.

రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ విఠల్‌రావు పడవలేదీసి తుఫాను బాధిత ప్రాంతాలలో సర్వేచేయడం ముదావహమేనని, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గోవాలంటి తిరిగి రాగానే సర్వేయంగా వైద్యమానిక సర్వే జరపాలని ఆయన అన్నారు. తాను ఈ విషయమై ముఖ్యమంత్రిని కోరనున్నామని ఆయన తెలిపారు.

అమెరికా కాంగ్రెస్

డెమొక్రాట్ల మెజారిటి

వాషింగ్టన్ నవంబరు 6 : అమెరికాలో మంగళవారం జరిగిన ఎన్నికలలో అమెరికా సెనెట్, ప్రతినిధుల సభలలో డెమొక్రాటిక్‌పార్టీ మెజారిటీ సీట్లు సంపాదించింది.

సెనెట్‌లో డెమొక్రాట్లకు 53 స్థానాలు (అవసరమైన మెజారిటీ 51 మాత్రమే) లభించాయి.

ప్రతినిధుల సభలో మొత్తం 435 స్థానాలకు 218 సీట్లు డెమొక్రాట్లకు వచ్చాయి.

న్యూయార్క్ రాష్ట్రంలో 43 ఎంక్టారల్ వోట్లను హంఫ్రీ గెలుచుకున్నారు. ఎక్కడ నిక్సన్‌కు పూర్తి సరాయం లభించింది. ఈ రాష్ట్రంలో ఎనిమిదవ క్రితం డెమొక్రాట్ అభ్యర్థి కెనెడికి 383 మేర వోట్లు వచ్చాయి.

ఎలక్టోరల్ కాలేజీలో ప్రతిష్టంభన ఏర్పడితే అధ్యక్షుని ఎన్నిక సమస్య ప్రతినిధుల సభకు నివేదించబడుతుంది. ఒకవేళ ఇలా జరిగితే గత 144 సంవత్సరాలలో అధ్యక్షుని ఎన్నికసమస్య ప్రతినిధుల సభకు రావడం ఇదే ప్రథమం అవుతుంది.

అసలు ఈ పరిస్థితి రావడానికి దక్షిణాది రాష్ట్రాలలో వాలేస్‌కు మెజారిటీ రావడమే ముఖ్యకారణం.

అధ్యక్షుని ఎన్నికను ఎలక్టోరల్ కాలేజీ నిర్ణయించేవిధిగా రాజ్యాంగ సవరణ నిక్సన్, హంఫ్రీ సంపాదించగలిగితే తప్పనిసరి అవుతుంది.

1964 లో అమెరికా అధ్యక్షపదవికి పోటీచేసిన రిపబ్లికన్ అభ్యర్థి బారి గోల్డ్‌వాటర్ ఈసారి ఎన్నికలలో ఆరిజోనా గవర్నర్‌గా తిరిగి ఎన్నికైనారు.

మసాచుసెట్స్ నుంచి డెమొక్రాటిక్ అభ్యర్థి జాన్ మేకర్‌మాక్ ఎన్నికైనారు. ఈయన 1962 నుంచి ప్రతినిధులసభ స్పీకర్‌గా వుంటున్నారు. ఇప్పుడు ఈ సభలో డెమొక్రాట్లకే మెజారిటీ లభించినందున ఈయనే స్పీకర్‌పదవి కొనసాగించవచ్చు.

ఒక్లాహామాలో డెమొక్రాట్, ఇండియానాలో రిపబ్లికన్ అభ్యర్థి గెలిచారు. రోడేలెండ్‌లో కూడా డెమొక్రాట్ అభ్యర్థే గెలిచారు.

—:o:—

చెరుకు ధర చెల్లింపు సమస్య

ఉయ్యూరు ఫ్యాక్టరీ మేనేజిమెంటు ప్రకటన

విజయవాడ, నవంబరు 6 : ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీ (కె. సి. పి. వి. లిమిటెడ్) అడ్మినిస్ట్రేటర్ జైరెక్టరు శ్రీ వి. ఎల్. దత్ నేడిక్రింది ప్రకటన చేశారు.

"5 వ తేదీ ఆంధ్రపత్రికలో ఉయ్యూరు పంచదార ఫ్యాక్టరీవారు టన్నుకు 100 రూ.లు చొప్పున రైతులకు చెల్లించడానికి అంగీకరించారని, ఇందుకుగాను వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి మేనేజిమెంటువారిని అభినందించినట్లు ఒక వార్తను ప్రచురించారు.

"నేను మొన్న హైదరాబాదులో వున్నాను. దక్షిణ భారత చక్కెర మిల్లుల సంఘం ఆంధ్రశాఖ సమావేశంలో పాల్గొన్నారు. పంచదార ఫ్యాక్టరీలవారు— మార్కెట్‌లో స్వేచ్ఛగా నిర్కయించే చక్కెర ధర నుంచి క్వింటాలుకు రూ. 200 పుంజే ప్రతిపరి కప్పే టన్నుకు రు. 80 లకు నించి ఫ్యాక్టరీలు చెల్లించలేవని, చక్కెర ఈ సగటు ధర మీద ప్రతి క్వింటాలుకు రు. 10 ల చొప్పున చలకు ప్రతి టన్ను చెరుకునకు రు. 1.50. చొప్పున చెల్లించ గలవని— మా సంఘం వారు తీర్మానించారు. మేమంతా ఈ నిర్ణయానికి కట్టుబడి వున్నాము.

ఈ పరిస్థితిలో ఉయ్యూరు ఫ్యాక్టరీవారు టన్నుకు రు. 100 చెల్లించడానికి అంగీకరించారని వ్యవసాయమంత్రి మీకు ఎలా తెలియజేశారో అర్థం కాకుండా వుంది. ఉయ్యూరు ఫ్యాక్టరీ మేనేజిమెంటుకు సంబంధించిన వారు ఎవ్వరూ మంత్రిని కలుసుకోలేదని నేను స్పష్టంగా చెప్పాలను. నేను కూడా వారిని కలుసుకోనేలేదు. ఉయ్యూరు ఫ్యాక్టరీవారు టన్నుకు రు. 100. లుచొప్పున చెల్లించడానికి అంగీకరించ లేదన్న విషయాన్ని మీరు ప్రచురించగోరుతున్నారు".

శాంతిచర్చలకు మళ్లీ అవరోధం

ఎన్.ఎల్.ఎఫ్. ప్రతినిధి వర్గం పాల్గొనడం పట్ల సైగాన్ ప్రభుత్వ ఆక్షేపణ ఫలితం

పారిస్, నవంబరు 6 : [illegible] చర్చలకు విస్తృత ప్రాతిపదికపై [illegible] ఇక్కడ జరుగనున్నట్లు తొలి సమావేశంలో పాల్గొనడానికి సైగాన్ తిరస్కరించినందున అమెరికా కోరికపై సమావేశం వాయిదా పడింది. వియత్నాం యుద్ధ పరి సమాప్తికి ఇక్కడ జరుగుతున్న చర్చలలో నిర్మాణ ప్రతిష్టంభన త్వరలో తొలగుతుందన్న ఆశలు ఈ కారణంగా దెబ్బతిన్నాయి.

పారిస్ సమావేశాలలో జాతీయ విమోచన సంఘం— వియత్నాంగణరాజకీయవిభాగం— ప్రతినిధులలో చర్చలు జరపడానికి సైగాన్ ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించలేదని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు ఎన్‌గ్యుయెన్ వాన్ థియూ 4 వ తేదీ రాత్రి తన దేశ ప్రజలకు స్పష్టం చేశారు.

హనోయ్ నేరుగా లేనట్లే చర్చలు జరపాలనీ, జాతీయ విమోచన సంఘంతో ఉత్తర వియత్నామ్ ప్రతినిధి వర్గంలో భాగంగా మాత్రమే ఉండాలనీ దక్షిణ వియత్నాం పట్టు బట్టింది.

"వియత్నాం (దక్షిణ) ప్రభుత్వం" ప్రతినిధులు పాల్గొనకపోతే వియత్నాం భవిష్యత్తును గూర్చి ఎలాంటి చర్చలు జరిగే వీలులేదని అమెరికా ప్రతినిధి బకరు నిన్న చెప్పారు. అయితే పారిస్ శాంతి చర్చలలో సైగాన్ పాల్గొనటంలేదని అమెరికన్లు ఇంకా గట్టిగా ఆశిస్తున్నారు.

"అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అంగీకారాన్ని అనుసరించి" శాంతి చర్చలలో పాల్గొనడానికి తాము ఇష్టపడుతున్నట్లు ఆదివారం సభ్యులతో కూడిన జాతీయ విమోచన సంఘపు ప్రతినిధివర్గం తెలియజేసింది. ఈ ప్రతినిధి వర్గం రేపు పారిస్ వస్తుంది.

ఉత్తర వియత్నామ్ ప్రతినిధివర్గంతో మే నెలలోనే చర్చలు జరుపుతున్న అమెరికా ప్రతినిధివర్గం, నేడు జరగనున్న సమావేశం వాయిదా పడాలని కోరినట్లు తెలిసింది.

సైగాన్, వాషింగ్టన్‌ల మధ్య లభించిన పాడు బేధాలు కలవన్న సూచనను శ్రీ వాన్ థియంచెరు. జాతీయ విమోచన సంఘపు ప్రతినిధులు ఉత్తర వియత్నాం ప్రతినిధి వర్గంలో భాగంగానే పాల్గొనాలనీ, చర్చలలో విమోచన సంఘపు ఏ విధంగాను గుర్తించరాదనీ ఉభయ దేశాల ప్రభుత్వాలు పట్టు బడుతున్నవని ఆయన చెప్పారు.

శాంతి చర్చలలో పాల్గొనడానికి తాము నిరాకరించడం శాంతికి అవరోధం కల్పించడం కాదని కూడా శ్రీ వాన్ అన్నారు. సమాధాన నిర్మాణ నిధానాలపై సుదీర్ఘమైన వాగ్వివాదంలో శాంతి చర్చలకు అంత రాయం కలిగించే బదులు విస్తృత చర్చలకు ముందుగా "ప్రతి సమయం పిన్నస్థంగా" అడుకోవాలని తమ ప్రతినిధి వర్గం కోరుతున్నదని ఆయన చెప్పారు.

ఇది సైగాన్‌కు అతి ముఖ్యమైన విషయమని శ్రీ వాన్ అన్నారు. "ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిల్చిపోయిన అనంతరం కూడా దక్షిణ వియత్నాంలో సివిలియన్ జనాలపై భయోత్పాతం కలిగించే చర్యలు కొనసాగిస్తున్న విమోచన సంఘపు ప్రతినిధులతోపాటు మేము ఒకేబోట ఎలా కూర్చోగలుగుతాం ?" అని ఆయన ప్రశ్నించారు.

"ఇది మాకు సిద్ధాంత సంబంధమైన విషయం. ప్రత్యేక ప్రతినిధి వర్గంగా సమావేశంలో పాల్గొనాలని విమోచన సంఘం కోరితే, మేము ఆ సమావేశంలో పాల్గొనం" అని శ్రీ వాన్ వివరించారు.

"ఉత్తర వియత్నాం, మేము వేరువారి చర్చలు జరపడం' శాంతిసాధనకు అత్యుత్తమ మార్గమని కూడా ఆయన చెప్పారు.

అమెరికాపై ఉత్తర వియత్నాం ఆరోపణలు

హాంగ్‌కాంగ్, నవంబరు 6: బాంబింగ్ నిల్చిపోయాక అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఉత్తర్వు చేసిన అనంతరం కూడా ఉత్తర వియత్నాం భూభాగంపై గూడచారి చర్యలు కొనసాగించేందుకు అమెరికా తన సైనిక విమానాలను పంపుతున్నదని హనోయ్ రేడియో నిన్న ఆరోపించింది.

"అమెరికా గూడచారి విమానాలు వియత్నాం [illegible] లోపలికి ఇంకా అక్రమంగా దాటుకుని వస్తూనే ఉన్నాయి." అని తెలిపిన విదేశాంగశాఖ ప్రకటనగా అది ఉటంకించింది.

కాంగ్రెస్‌పార్టీ: ప్రధాని హెచ్చరిక

(నిన్న సిబి తిరువాయి)

రికా రాజ్యాలలో ఇటీవల తాము జరిపిన పర్యటనను సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ ఈ పర్యటనవల్ల అమూల్యమైన స్నేహా సారథులను నిర్మించుకునే పిలు కలిగినందుకు తాము ఆనందిస్తున్నామని శ్రీమతి గాంధి అన్నారు.

అయితే ప్రపంచంలో దుర్భర్జన్య కాండ చెలరేగి పీరుచందటం మనకు బాధాకరంగా ఉన్నదని ఆమె చెప్పారు. వియత్నాంలో బాంబింగ్ నిల్చివేత, ఆ ప్రాంతంలో శాంతి సాధనకు దారితీయగల చర్చలకు మరి కొన్ని అవకాశాలు కల్పించగల ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

"అధ్యక్షుడు శ్రీ జాన్సన్ చాలాసాహసంతో క్లిష్టమైన ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు" అని కూడా ఆమె అన్నారు.

వియత్నాంలోనే కానివ్వండి లేదా పశ్చిమ ఆసియాలోనే కానివ్వండి భారతదేశం శాంతిని గాఢంగా వాంఛిస్తున్నదని ప్రధానమంత్రి చెప్పారు.

"కొన్ని లక్ష్యాల సాధనకు కొన్నిసార్లు బలప్రయోగం జరగడం విచారకరం. ఆయుధ బలమే అతిముఖ్యమైన సత్యంగా కనిపిస్తోంది. దీని అర్థం భారతదేశం శాంతిసాధనకు తాను జరుపుతున్న కృషిని విరమించుకోవాలని కాదు. "పరిస్థితి ఎంత గడ్డుగా ఉంటే మనం అంత గట్టిగా పోరాడాలి" అని గాంధిజీ అనేవారు. ఆ సందేశాన్ని ఆచరించడం ఈనాడు దేశాలకూ, రాజకీయాలకూ కూడా పెద్ద సవాలుగా ఉన్నది" అని ఆమె వివరించారు.

భాషాసమస్యపట్ల దేశమంతా అన్నిటినీ గాంధిజీ సూచించిన మార్గంలో పరిష్కరించుకోవాలని మేము గాంధి ఉద్బోధించారు.

దేశం విచ్ఛిన్నకారణులను, బ్రహ్మాండమైన శక్తులనుగల ఎదుర్కొనవలసి వచ్చినా కొంత ప్రగతిని సాధించిందనీ, అయితే భాషా సమస్యవంటి చిక్కులు ఇంకా కనిపిస్తూనే వున్నవనీ వాటిని అహింసాయుతంగా గాంధేయ మార్గంలో పరిష్కరించుకోవాలనీ ఆమె సూచించారు.

భాషాసమస్యపై అధిక సంఖ్యాకుల అభిప్రాయానికిగాని బలీయమైన వర్గం అభిప్రాయానికిగాని మన్నన లభించరాదని ప్రధాని అన్నారు.

గాంధిశతజయంతి సంవత్సరంలో మంచి నిటి సరపరా కార్యక్రమానికి ఛిన్న పాధాన్యాన్ని శ్రీమతిగాంధి సమర్పించారు. "కొన్నిలగాన కన్న ముఖ్యమైన కార్యక్రమాలతో దీనిని ఎన్నుకున్నాముంచే, ఎంచేసీ అన్నిటి ఖర్చు ముఖ్యమైనది కాదనే అంగీకారణం. సమస్యలికమైన కార్యక్రమాలను ముందు ఎన్నుకుని ఒక్కొక్క అడుగు వేయాలి" అని ఆమె వివరించారు.

ఈ తీర్మానాన్ని విశాల దృక్పథంతో పరిశీలించాలనీ గాంధిజీ భారతదేశానికీ, ప్రపంచానికీ కూడా విశిష్టమైన వ్యక్తి అనీ ప్రధానమంత్రి అన్నారు "దవర్జన్యానికి పాల్పడే దోరణి హెచ్చుమీరుతూండటంద్వారా ప్రపంచక్రమేపీ గాంధిజీ విశిష్టతను ఆయన సందేశం సూచించిన పరిష్కారాన్ని అవగాహన చేసుకుటున్నది. మనతరంవారికి భవిష్యత్తులో వస్తే తరాలమీద ఆయన ప్రభావం ఎంత గాఢంగా ఉంటుందో చరిత్ర నిరూపిస్తుంది" అని కూడా ఆమె అన్నారు.

అధికాంశపు మన్నాత్తుత్తి అగ్గదిల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య విభేదాలు ఇత్యాది సమస్యలను దేశం ఎదుర్కొంటున్నదనీ, అందరికీ లేదా అధిక సంఖ్యాకులకు ఆమోదనీయమైన గాంధిమార్గంలో ఈ సమస్యలను పరిష్కరించుకొనవచ్చునని ఆమె అన్నారు.

వివిధ సమస్యలు సమగ్రంగా చర్చించడానికి అఖిలభారత కాంగ్రెసు సంఘం కొన్ని బృందాలను ఏర్పాటు చేయాలనీ, ఆ బృందాల నివేదికలపై ఏ. ఐ. సి. సి. మహాసభలో చర్

గాంధీ సిద్ధాంతాల ఆచరణకై దీక్ష

ఏ.ఐ.సి.సి.లో గాంధీ శతజయంతి ఉత్సవాల తీర్మానం ప్రతిపాదిస్తు మొరార్జీ ఉద్బోధ

కున్నూరు, నవంబరు 6:

సత్యం, అహింస, ధర్మం అనే సూత్రాలు ప్రాతిపదికగా భారతదేశాన్ని పునర్నిర్మించాలన్న మహాత్ముని కలలను సిద్ధింపచేయటానికి కంకణం కట్టుకోవాలని ఆంధ్రదాని శ్రీ మొరార్జిదేశాయ్ నేడు అంగ్రసేవాయులను ఉద్బోధించారు.

ఇక్కడ జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశాలలో గాంధీజీ శతజయంత్యుత్సవాల గురించి అధికార తీర్మానాన్ని శ్రీ దేశాయ్ ప్రతిపాదిస్తూ, గాంధీజీ లక్ష్యాలను సాధించటానికి సమాజంలోని అన్ని వర్గాలు, మతాలు కలిసి కృషిచేయాలని కోరారు.

నేటి ఉదయం సమావేశాలలో గాంధి శతజయంత్యుత్సవాల తీర్మానంపై మూడు గంటలపాటు చర్చ జరిగింది. గాంధీజీ ప్రారంభించిన అస్పృశ్యతా నివారణ, పరిశుభ్రత, మతసామరస్యం వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ సభ్యులు చేపట్టాలని తీర్మానంలో కోరారు.

చర్చలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం చేసుకుంటూ, దేశసమస్యలను ఎదుర్కొనటానికి పార్టీ కొత్త విధానాలను, కొత్త పద్ధతులను అవలంబించాలని కోరారు. కష్టపడి పనిచేయటానికి ప్రజలు సంసిద్ధులుగానే వున్నారు. అయితే వారి సంసిద్ధతను ఎలా ప్రోత్సహించటమన్నదే ముఖ్యమైన ప్రశ్న అని శ్రీమతిగాంధి అన్నారు.

శ్రీ దేశాయ్ ప్రతిపాదించిన అధికార తీర్మానాన్ని శ్రీ అతుల్యఘోష్ సమర్థించారు. తీర్మానంపై శ్రీ వి. కె. ఆర్. వి. రావు (కేంద్ర రవాణామంత్రి) శ్రీ ఎన్. ఎస్. మిశ్రా, శ్రీ బిభూతిమిశ్రా మొదలైనవారు ప్రసంగిస్తూ, యువతరం వారికి గాంధిసిద్ధాంతాలను బోధించాలని కోరారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఒక గంటసేపు ప్రసంగించారు. శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో యీ క్రింది అంశాలను పేర్కొన్నారు: దేశస్వాతంత్ర్యం, తన జీవితకంతంటే మహాత్మాజీ మిన్నగా ఎంచిన అస్పృశ్యతా నివారణ యింకా పూర్తిగా అమలు జరుగలేదు. ఈనాడు అది యింకా పెచ్చుగా వున్నది.

"దేశస్వాతంత్ర్యాన్ని సంపాదించిన కాంగ్రెసును మహాత్మాగాంధి తీర్చిదిద్దారు. స్వాతంత్ర్యంవలన లాభం ఏమిటో ఆయన చెప్పారు. ఇప్పుడు మహాత్మాగాంధి మనమధ్యలో లేరు. కాబట్టి ఆయన సిద్ధాంతాలను అమలుపర్చవలసిన బాధ్యత మనపై బడింది.

"దుర్జన్యాన్ని, అసహనత్వాన్ని ఎదుర్కొనవలసిందిగా మేము కాంగ్రెస్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాము. గాంధి సిద్ధాంతాలను ఆచరణలో పెట్టటానికి ప్రతివారు కృషిచేయాలి. స్వరాజ్య సాధనకై ఆలోచనలో మనం పొందిన కష్టాలకంటే యిప్పుడు ఎదుర్కొనవలసి వస్తున్నది ఎక్కువకాదు.

స్వాతంత్ర్య సముపార్జనా సమరంలో యిబ్బందులు లెటువంటివో యిప్పటి యువతరానికి తెలియదు. అనాటి చరిత్రను యిప్పటి తరం వారికి తెలియజెప్పటానికి మనం అవసరమైన శ్రద్ధ తీసుకొనటంలేదు. అదే జరిగితే ఆ రోజుల్లో మహాత్ముడివలనమనం పొందినటువంటి ఉత్తేజం వీరికిగూడా లభిస్తుంది.

"గత 20 సంవత్సరాలలో దేశం కొంత ప్రగతి సాధించింది. అయితే ఆ ప్రగతి అనుకున్నంత పెద్దగా లేదు. అంతమాత్రంచేత నిరాశపడవలసిన అవసరంగూడా లేదు.

"దేశంలో అస్పృశ్యత పూర్తిగా నివారించబడిందని చెప్పలేము. ఒకవిధంగా యిదివరకటికంటే జాడ్యం యిప్పుడే పెచ్చుగా వుంది. అందుచేత దానిని తొలగించటానికి మరింత ఎక్కువగా కృషి జరపాలి. అస్పృశ్యతా పాటించే వారిని శిక్షించడానికి ఒక చట్టం అయితే వున్నది. కాని ఆ చట్టం సరిగా అమలు చేయకపోతే ఏమిలాభం? హరిజనులపట్ల జరుగుతున్న అత్యాచారాలను తొలగించాలి. అస్పృశ్యతా సర్వదా నివారింపబడేటట్లు ప్రతివారు శ్రద్ధ వహించాలి.

"మంచినీటి సరఫరాలో సాధించిన ప్రగతి చాలా స్వల్పంతో సంవత్సరంలో ప్రారంభించి యీ కార్యక్రమాన్ని దేశమంతటా మరో ఆయిదు సంవత్సరాలలో పూర్తిచేయాలి. ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం సమకూర్చటానికి సుమారు 1000 కోట్లరూపాయలు ఖర్చుకాగలవని ఒక అంచనా వున్నది. ఇంతవరకు ఎన్నోవేలకోట్లు రూపాయలు ఖర్చు అయినవి. ఒక వెయ్యికోట్లు రూపాయలు దీనికై ప్రత్యేకించలేమా? మిగిలిన సమస్యలన్నీ దీనితరువాతనే అని భావించారు.

"దేశంలో విస్తృతంగా పరిశుభ్రతా రాహిత్యం నెలకొని వున్నది. పరిసరాలు పరిశుభ్రంగా వుంచేనేగాని మానసికంగా ఆరోగ్యం వుండదు. పట్టణాలు, నగరాలను పరిశుభ్రంగా వుంచటానికి కాంగ్రెస్‌వాదులు యుద్ధ ప్రాతిపదికగల కార్యక్రమం అమలు జరపాలి.

"ఇక నాలుగవది, అన్నింటికన్నా ముఖ్యమైనదీ అయిన వేర్పాటువాదం. కాంగ్రెస్‌వాదులు తమ శక్తినంతటినీగూడా గట్టుకుని దీనిని ప్రతిఘటించాలి. మతకలహాలు దేశానికి అప్రదిష్టాకరం. దీనివలన దేశపు ప్రాథమిక భద్రతకే ప్రమాదం ఏర్పడింది. దేశసమైక్యతను కాపాడటానికి సకలచర్యలు కైకొనాలి.

"తీర్మానంలో పై నాలుగు అంశాలకే ప్రాధాన్యత యిచ్చినంత మాత్రాన గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలను విస్మరించేసినట్లు గాదు. కేవలం ప్రభుత్వం పైననే ఆధారపడటం కాకుండా కాంగ్రెస్‌వాదులు స్వయం కృషికి బాగా అలవాటుపడాలి. మధ్యని పేదరిక నిర్మూలనలో చేయవలసినదంతా చేయటం [illegible] అనేదన్న అభిప్రాయం బలపడి వున్నది. అందుచేత సమిష్టి సహకారంపై ఆమోదించిన తీర్మానాన్ని వార్డుగా అమలు జరిపేటట్టు శ్రద్ధవహించాలి" అని శ్రీ దేశాయ్ తమ ప్రసంగంలో అన్నారు.

తీర్మానాన్ని కార్యవర్గంలో సీనియర్ సభ్యుడైన శ్రీ అతుల్యఘోష్ బలపరుస్తూ గాంధి శతజయంత్యుత్సవాలను జరుపుకొనటం భారతదేశపు ఆదర్శం అనే కొత్తపాలని అన్నారు. సమాజంలోను, ఆర్థికరంగంలోనూ అభివృద్ధికాలైనటువంటివి తొలగించాలని గట్టిగా వాదించిన మహాత్మాగాంధి ఒక విప్లవవాది అని ఆయన అన్నారు. అందుచేతనే శతజయంత్యుత్సవాలలో కేవలం తీర్మానంలోగల నాలుగు అంశాలకే ప్రాధాన్యం యివటం తగదు అని ఆయన అన్నారు.

పనిచేజాలికి ఇబ్బడబ్బుడు కాంగ్రెస్, ప్రభుత్వరంగంలో సంస్థలలో అధికారులు, పర్యవేక్షణ మధ్య అసమానతను తొలగించటానికి గుర్తిచేయాలని శ్రీ ఘోష్ కోరారు.

గాంధిసిద్ధాంతాలైన శాంతియుత విధానాలవలన భారతదేశం ఎంతో పురోగతి సాధించింది. ప్రజాస్వామ్య పద్ధతులద్వారా భారతదేశం గత 20 సంవత్సరాలలో సాధించిన ప్రగతి నిరంకుశ పరిపాలనగల రష్యా లేదా చైనా సాధించలేదు. భారతదేశంలో ప్రభుత్వరంగంలో ప్రణాళికల అమలు అపూర్వమైన సంఘటన అని శ్రీ ఘోష్ అన్నారు.

మహాత్మాగాంధి సిద్ధాంతాలు ప్రాతిపదికగా దేశాన్ని పునరుజ్జీవింప జేయాలని శ్రీ మిశ్రా అన్నారు.

జమ్మూకాశ్మీరు కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ మీర్‌కాశిం ప్రసంగిస్తూ, భారతదేశంలో ఎక్కడైనవరే చిన్న మతకలహం చెలరేగితే వెంటనే దాని భారతదేశపు శత్రువులు గోగుపరచి కొండంతలుగా చిత్రించగలరని అన్నారు. స్వాతంత్ర్యం పొందిన తరువాత 20 సంవత్సరాలకు యింకా మతకలహాలు సంభవించటం గర్హనీయమని ఆయన అన్నారు.

తీర్మానానికి సవరణ

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాటీజకా తీర్మానానికి ఒక సవరణ ప్రతిపాదిస్తూ, శతజయంత్యుత్సవాలలో గాంధిజీ సిద్ధాంతాల ప్రచారం జరగాలని కోరారు. దుర్జన్యాలద్వారా తమ కోర్కెలు సాధించుకొనాలనే విధానం అవలంభించే ప్రజల కోర్కెలను ప్రభుత్వం భారరు చేయరాదని ఆయన అన్నారు.

యువతరానికి గాంధి సిద్ధాంతాలను బోధించే కార్యక్రమం రూపొందించాలని ఆయన మరొక సవరణ ప్రతిపాదించారు.

స్వాతంత్ర్యం తరువాత గాంధిజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టలేక పోవటం చేతనే విదేశాలలో భారతదేశపు గౌరవానికి నష్టం వాటిల్లుతున్నదని కేంద్రమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు అన్నారు. (యు. ఎన్. ఐ)

విజయవాడలో భారీవర్షం

విజయవాడ, నవంబరు 6: ఆంధ్ర కోస్తాలోని తుఫాను ఫలితంగా నిన్న ఉదయం నుండి యీ రోజు ఉదయం వరకు 120.4 మిల్లిమీటర్లు అనగా సుమారు 10 దుక్కుల వర్షం పడినట్లు యిక్కడి సబ్‌కలెక్టరు ఆఫీసులోని అబ్జర్వేటరీ రీడింగు వల్ల తెలుస్తోంది.

తుఫాను గాలి లేక పోయినప్పటికీ నిన్న ఉదయంనుండి వర్షం పడుతూనే వుంది. నిన్న రాత్రి అయిదారు గంటలు సేపు కుండపోతగా వర్షం పడింది. నిన్న రాత్రి పడిన వర్షానికి పట్టణంలోని చాలా రోడ్లు జలమయమైపోయాయి. అయితే ఉదయానికి ఆ నీరంతా చాలా మటుకు తగ్గిపోయింది. పల్లపు ప్రాంతాలలో మోకాలు లోతుగా నీరు నిలిచాయి. కొన్ని చోట్ల యిండ్ల గడపల దాటి కూడా కొంత నీరు లోపల ప్రవేశించింది. ముఖ్యంగా నీరు నేడలు నివసించే ప్రాంతాలలో యిండ్ల చుట్టు మోకాలు లోతు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం కలిగింది.

ఇండ్లు కూలిపోయి పడిపోవటం గాని, దెబ్బలు పిరిగి పడిపోవటం గాని జరుగ్గ పోయినా కొన్ని రోడ్లకు గండ్లు పడ్డాయి. ముఖ్యంగా ప్రభుత్వ అతిథి గృహానికి, జనీపంలో డోర్నకల్ రోడ్డులో మూడు నాలుగు చోట్ల గండ్లు పడటం తాత్కాలిక రిపేరు పనులు జరగటం సంభవించింది.

రాజమండ్రి హోటళ్ళలో కాఫీ, టీ సప్లయి బంద్

రాజమండ్రి, నవంబరు 6: హోటల్ యజమానులు అధికధర చెల్లించి పాలు కొనడానికి నిరాకరించడంతో నిన్నఉదయం నుంచి యిక్కడి హోటళ్ళలో కాఫీ, టీ అమ్మకం నిల్చిపోయింది.

పాలవ్యాపారస్థులు పాలు లీటర్ ధర 85 పైసలుగా [illegible]



తూర్పు సరులపై భారత-పాక్ చర్చలు

డిసెంబర్ 9న న్యూఢిల్లీలో ఆరంభం

న్యూఢిల్లీ, నవంబరు 6: తూర్పు సరుల సమస్యపై భారత పాకిస్తాన్ దేశాల మధ్య కార్యదర్శుల స్థాయి చర్చలు డిసెంబరు 9 న లేదిన న్యూఢిల్లీలో జరగగలవని నేటి క్కడ ప్రకటించబడింది.

తూర్పు సరుల సమస్యకు సంబంధించిన సాంకేతిక విషయాలన్నీ, ఈ వరకే జరిగిన చర్చల్లో సాధించిన పురోగతిని సమీక్షించేందుకు, సాంకేతికజ్ఞుల స్థాయిలో చర్చలను త్వరితం, ఫలితవంతమైనందుకుబలుసరించవలసిన పద్ధతులను రూపొందించేందుకు కార్యదర్శుల స్థాయి చర్చలు జరగాలన్న, భారత ప్రభుత్వం సూచనకు పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించింది. ఆ ప్రకటన తెలియజేసింది.

భారత ఇంజనీర్లు నవంబర్ 10 నుంచి 12 వరకు తూర్పు పాకిస్తాన్‌లోని గంగికోబాడక్ ప్రాంతాన్ని సందర్శించడానికికూడా పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించిందని ఆ ప్రకటన తెలియజేసింది.

భారత్ ఇంజనీర్లు నవంబర్ 10 నుంచి 12 వరకు తూర్పు పాకిస్తాన్‌లోని గంగికోబాడక్ ప్రాంతాన్ని సందర్శించడానికికూడా పాకిస్తాన్ ప్రభుత్వం అంగీకరించిందని ఆ ప్రకటన తెలియజేసింది.

పాడిగం ప్రాజెక్టు పూర్తిగా ధ్వంసం

శ్రీకాకుళం జిల్లాలో తుఫాను ఫలితం

(స్టాఫ్ రిపోర్టర్)

విశాఖపట్టణం, నవంబరు 6.

20 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడి, ఎదివేల ఎకరాలకు పైగా భూమికి నీరు సరఫరా చేస్తున్న పాడిగం నీటి పారుదల ప్రాజెక్టు శ్రీకాకుళంజిల్లా పోంపేట తాలూకాలో తుఫాను కారణంగా ధ్వంసమైపోయింది. ఆ ప్రాజెక్టుకు చెందిన పేద్దపు తిజూకా లన్నింటికీ గండ్లుపడ్డాయి.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాజగోపాలరావు ఈ సమాచారం అందజేశారు. పిఠాపురం, పోంపేట తాలూకాలలో తుఫాను భీభత్సానికి గురి అయిన గ్రామాలను కలెక్టర్ శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి పర్యటించారు. ప్రముఖ శ్రీ బి. రాజగోపాలరావు, ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరావు ఆయన వెంట వెళ్ళారు.

జేసి, ఎలాసావురంవంటి 4 రేవు పట్టణాలు తాత్కాలిక పూర్తిగా గండ్లు పడినవని శ్రీ రాజగోపాలరావు చెప్పారు. పైడిగం పాకు మంగా పుష్కలమైన కాలువకు భారీగా గండ్లు పడినవని, గండ్లు పూర్తిగా కొట్టుకుపోయినవని ఆయన అన్నారు. పాత పెక్కలినుంచి, పిఠాపురం వరకు పరిహద్దువరకు 50 మైళ్ళకుపైగా విస్తీర్ణంలోగల కొబ్బరి, పసిలోటలు పూర్తిగా తుడిచిపెట్టుకు పోయాయి. నిటిలో ఎనిమిది సంవత్సరాల నుంచి, అరవై సంవత్సరాలవరకు వయస్సుగల లోటలున్నాయి. ఇక్కడి ఉత్పత్తులు ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్‌లకు ఎగుమతి అవుతున్నాయి. మిగిలివున్న 20 శాతం కొబ్బరి చెట్టతలలు, సెనుగాలి

మిగతా 4 వ పేజీలో

జులై - సెప్టెంబర్‌ల మధ్య 82 కోట్ల అప్పు

ఒప్పందాలపై భారత్ సంతకం

న్యూఢిల్లీ, నవంబరు 6: 1968 జూలై సెప్టెంబర్ మధ్యగల మూడు నెలల కాలంలో 82.18 కోట్ల రూపాయల మేరకు కొత్త ఋణ ఒప్పందాలపై భారత దేశం సంతకాలుచేసింది.

1968 ఏప్రిల్—జూన్ మధ్యగల మూడు నెలల కాలంలో 304.37 కోట్ల రూపాయల ఋణఒప్పందాలు జరిగాయి.

వీటిలో భారత ఆర్థిక ప్రగతికి విదేశాలు, విదేశ సంస్థలు యిచ్చిన ఋణం 1063 కోట్ల డాలర్లకు పైగా అయింది. వీటిలో అమెరికా నుండి అందిన పి. ఎల్. 480 సహాయం, అంతర్జాతీయ ద్రవ్యనిధి సహాయము చేరలేదు.

భారత్ పశ్చిమరాష్ట్రమ అభివృద్ధికై సెప్టెంబర్ నెలలో నార్వే ప్రభుత్వం 20 లక్షల డాలర్లు సహాయం చేసింది.

భారత దేశంలో వివిధ సంస్థలకు పోర్డ్ సంస్థ 940510 డాలర్లను సహాయంగా సమంజూరు చేశింది.

గురునానక్ 500 వ జన్మదినోత్సవం

జాతీయఉత్సవంగాజరపాలని సిక్ మహాసభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 6: సిక్కు మత వ్యవస్థాపకుడైన గురు నానక్ 500 వ జన్మదినోత్సవాన్ని ఏడేళ్ళ సంవత్సరం జాతీయ స్థాయిలో జరపాలని గాంధి స్టేడియంలో నిన్న సమావేశమైన అనేక వేలమంది సిక్కులు ప్రభుత్వాన్ని కోరారు.

ఆ రోజును జాతీయ సెలవు దినంగా ప్రకటించాలని కూడా వారు కోరారు.

గురునానక్ జన్మదినోత్సవం సందర్భంగా నిన్న మహాసభ జరిగింది. ఇంత పెద్ద సభ యింతకు ముందెప్పుడు జరుగలేదని భావిస్తున్నారు. పక్షపు పాకిస్తాన్‌లో వున్న గురునానక్ జన్మ స్థలమైన నానక్‌కన సందర్శించటానికి వెళ్ళే యాత్రికులకు పాక్ ప్రభుత్వం వీసాలు స్వేచ్ఛగా యివ్వాలని కూడా కోరారు.

శ్రీ రాజపాల్‌సింగ్ చేసిన విజ్ఞప్తి ఫలితంగా అక్కడికక్కడే ఒక లక్ష రూపాయల విరాళం వసూలైంది.

కొత్త పద్ధతి పరిసేద్యం

నాగార్జునసాగర్ ప్రాంతంలో సఫలమైన ప్రయోగం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 6: నాగార్జునసాగర్ ప్రాంతంలో కొద్దిపాటి నీటిపారుదల సదుపాయాలుగల పరిస్థితులలో పరి పండించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి రైతులకుచూపామని రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ టి. ఏ. రెడ్డి నిన్నకక్కడ చెప్పారు.

ఈ ప్రయోగం విజయవంతమైనందున ఈ యేడాదిలో రైతులు పెద్ద యెత్తున పరినాట్లు వేయసంకల్పించాలని ఈ యేడు 50 వేల యెకరాలో ఈ ప్రాంతంలో పరి వేస్తున్నట్లు ఆలచనా వేయబడిందని ఆయన తెలిపారు.

కొద్దిపాటి నీటి సౌకర్యం ప్రాంతాలలో నల్లభూములు తరతమ భేదాలతోవున్నవని, సామాన్యంగా ఈ నేలలో ప్రత్తి, జొన్న, మొక్కజొన్న, మిరప పండిస్తుంటారని, కాని పరి సాగు ప్రయోగం విజయవంతమైనందున వ్యవసాయదారులు ఎకరాకు 20 బస్తాల ధాన్యం కూడా సంపాదించుకోగలరని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

జూలై మొదటివారంలో నైఋతిఋతు సవరాలవల్ల కలిగే నీళ్ళాల ఫలితంగా పరినంట స్వల్పధారపంటగా పెరిగిందని, పెట్టనన్నాలు పేకారని, ఈ సాగులో ఆయిదు చమ్పులు నిచ్చి రోట్ల, 50 కిలోల అమోనియంఫాస్ఫేటు వినియోగించబడిందని, 45 రోజుల తర్వాత చుప్పటం ముగిసి ఎకరాకు 20 పొట్ల చొప్పున ఎత్రజనివేసి ఆ తర్వాత పొలాలలోకి నీరువదలడం జరిగిందని, అప్పటి నుంచి వారానికొకసారి లేదా 10 రోజులకొకసారి భూమి సిచ్చి తడిబట్టి నీరుపదిలారని ఆయన చెప్పారు.

ఈ పద్ధతిలో సాగు ఖర్చు మామూలు కంటే తక్కువే అయినదని శ్రీ రెడ్డి తెలిపారు.

స్వల్పపాటి నీళ్ళగల ప్రాంతాలలో పరి పండించినా, వాయుధాన్యాలు, ప్రత్తి, నిలవ సంటిసంటలను కూడా సరుగు ప్రయోగంలో చేయవచ్చునని ఆ విధంగా భూసారాన్ని రక్షించవచ్చునని ఆయన చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింది భూములలో సమగ్రపంటమైనటువంటి ఈ ప్రయోగాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టు భూములకు కూడా విస్తరింపజేస్తామని వ్యవసాయశాఖ డైరెక్టర్ తెలియజేశారు.

గమనిక

"ఆధ్యాత్మికతంగా ఒందబలో ఇద్దరు బాలికలు వైద్య కళాశాల సీట్లు" అన్న శీర్షిక క్రింద లోపలి 30వ తేదీన ప్రచురించబడిన వార్త సరికాదు. రిజర్వు జాబితాలోని వారికి ఖాళీయున్నట్లయితే వైద్య కళాశాలల్లో ప్రవేశం యిచ్చే సూచనలు వచ్చితే ప్రకటనే పేరిరువురికి సీట్లు యివ్వడం జరిగిందని, దర్యాప్తు జరిపితంకాదని ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రత్యేక దర్యాప్తులు, పరిశీలనలు కూడా జరగలేదని ఆయన తెలియజేశారు. —సం.

ఆర్థిక స్వాతంత్ర్యానికై దీక్షాయుత కృషి

ప్రధాని ఉద్బోధ: పనాజిలో డాకర్ కున్హా స్మారకనిధి సంస్థకు ప్రారంభోత్సవం

పనాజి, నవంబరు 6: ప్రపంచంలో ఇప్పటికీ చాలా దేశాలు విదేశ పాలనలో ప్రమగ్నమైవున్నవని, ఈ దేశాలు కూడా నిమిత్తమై త్వరలోనే స్వతంత్ర దేశాలు కాగలవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆకాంక్ష వ్యక్తపరచారు.

ప్రపంచంలోని అన్ని ప్రాంతాలు విముక్తి పొందినే స్వాతంత్ర్య పోరాటంపూర్తి అయినట్లుకాదని ఆమె చెప్పారు.

ఏ దిక్కుడ గోవా స్వాతంత్ర్య పోరాటం డైనమిక్ ట్రస్ట్ బ్రదర్స్ బాంబాడాన్లా స్మారక భర్త నిధి సంస్థకు శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా చెప్పారు.

ఒక దేశభక్తుని పేరుని స్మరిస్తున్నప్పుడు ఆయన ఎందుకోసం పోరాడారో మనం తెలుసుకోవాలని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ సమావేశానికి గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సకుల్‌సింగ్ అధ్యక్షత వహించారు. గోవా శాసన సభ స్పీకర్ శ్రీ జి. ఎ. కామత్ (ధర్మనిధి సంస్థ చైర్మన్) సభికులకు స్వాగతం చెప్పారు.

గోవారు ఉజ్వల భవిష్యత్తుకలదని, కాని గోవాను కష్టపెట్టి పని చేయాలని, ఈనాడు మనం కష్టపడకుండా ఉజ్వలభవిష్యత్తును ఆశించలేమని ఆమె ఉద్బోధించారు.

ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యం సాధించి నిజ రాజకీయ స్వాతంత్ర్యం పొందినవారు, ఆసియా, ఆఫ్రికాలలోని అనేక దేశాలు ఈ శతాబ్దంలో స్వాతంత్ర్యాన్ని సాధించినవని ఇంకా కొన్ని దేశాలు విముక్తి కావలసివున్నవని శ్రీమతి గాంధి చెప్పారు.

మన దేశంలో ప్రస్తుతం గాంధి శతజయంత్యుత్సవ సంవత్సరం జరుగుతున్నదని మహాత్ముని కలలు నిజమయ్యేటట్లుగా దేశాన్ని నిర్మించవలసి వచ్చినంతా కృషి చేయాలని ప్రధాని ఉద్బోధించారు.

విద్యార్థులు, బస్సు కార్మికుల కొట్లాట

ఉదయమండలం, నవంబరు 5: విద్యార్థులకు, రవాణా కార్మికులకు నిన్న యిచ్చట జరిగిన కొట్లాటలో 16 మంది గాయపడ్డారు.

ఆకాశవాణి

గురువారం, నవంబరు 8

హైదరాబాద్ - ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 7.45 భక్తి పదులు 7.15 గాంధి జూర్నలు 1.40 వార్తలు 7.45 గీతిమాల 7.55 జూర్నలు 8.30 వాద్యగోష్ఠి

మ. 11.45 పిలకాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరువాత 1.40 చిత్రగీతి 2.00 లలితగీతాలు

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 పల్లెటూరి పిలుపు 7.30 చిత్రగీతి 8.00 యువసారథి 8.30 లలితసంగీతం 8.15 ఢిల్లీనుండి రిలే 9.30 వెనుదువాడపరి 10.40 జనగణమన.

హైదరాబాద్ - బి

(283 మీ)

మ. 2.00 వాణిజ్యం 2.20 పదులిస్ .

రా 8.00 శ్యామలాపి 8.30 సుగం సంగీత్ 8.45 శాస్త్రీయసంగీత్ 9.00 చిత్ర సంగీత్ 10.00 శ్యామలాపి 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 గాంధి జూర్నలు 7.40 వార్త

మ. 11.45 పిలకాలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరువాతమం జరి 2.01 చిత్రతరంగిణి

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలితసంగీతం 6.30 చిత్రతరంగిణి 7.15 సంటుసీమలు 7.45 ప్రసంగం 8.00 యువ సారథి 8.30 వీణ 9.15 ఢిల్లీనుండి రిలే 9.30 ఎ. పి. ఎస్. కృష్ణారావు 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 నాదస్వరం 8.45 చిత్రగానం 9.15 సి. సరిజ: గాత్రం 9.45 వయోలిన్ 10.00 నాదస్వరం 10.30 మధుర గీతం .

మ. 1.00 స్త్రీలకు 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 సంగీత పాటలు 5.45 సంస్కృత పాటలు 6.30 వీణాయుగళం 6.45 శ్రోతలు కోరిన పాటలు 8.15 రూపకం 8.45 వాద్యసంగీతం 9.15 పదులిస్ 11.00 జనగణమన.

క్రొత్త పామాలివ్ షేవ్ బ్రష్ మీ క్షౌరమునకు ఎక్కువ సుఖమును చేకూరుస్తుంది



ఇదుగో పూర్తిగా కొత్త లుక్ తన్నిన నుదుటుతో అత్యుత్తంగా పనిచేస్తుంది! ప్రత్యేకంగా తయారుచేయబడిన ఈ కొత్త అతి మృదువైన పరిమళ ఎమ్మెల్ నుదుటును కలిగించుట అనుభవించే పరిశుభ్రమైన పరంగా ఆహ్వానతీసేవి. మలకలగా పట్టుకొనుటకు అనువుగా పిడి పొందించబడింది. రేపటి నున్నటి సుఖక్షౌరము నిమిత్తం, నేటే పామాలివ్ షేవ్ బ్రష్‌ను తీసుకోండి!

PSB-G.2 TL

సిబర్స్ ఆహ్వానము

'పార్శ్వముఖాలు చూచి తారలపేర్లు చెప్పండి' గెలవండి

రు. 30,000

మొదటి బహుమానము రు. 19,000
రెండవ బహుమానము రు. 8,000
మూడవ బహుమానము రు. 3,000

మీరు చేయవలసినది ఇదే.

మీ కిక్కడ చూచే పది పార్శ్వముఖాలు, ప్రముఖ భారతీయ తారలవి. "సిబర్స్ ఎంట్రీఫారంగా ఉపయోగించండి" అని వ్రాయబడిన ఖాళీ ప్రదేశంలో, నందు 1. వద్ద, ఒకవద పార్శ్వముఖం గుర్తుచేయబడిన తారపేరు వ్రాయండి. (ఉదాహరణకు: ఒకవపార్శ్వముఖం నటి 'సిమి'కి సంబంధించినదని మీరు అనుకొన్నపక్షంలో, ఖాళీ బాక్సులో ఖాళీగా నం. 1.కి ఎదురుగా "సిమి" అని వ్రాయాలి.) ఈ విధంగా ఖాళీలన్నీ ఒకటి నుండి పది వరకు నింపాలి. ఆ తరువాత, మేము కోరిన ఇతర వివరాలుకూడా పూర్తిచేసి సిబర్స్ సిగరెట్ల ఐదు ఖాళీ ప్యాకెట్లును ఇతరేసి, పూర్తి చేయబడిన ఎంట్రీఫారాన్ని, క్రింద నిర్వబడిన చిరునామాలో ఏదో ఒకదానికి పోస్టు చేయండి. ఇక్కడ 40 సినిమాతారల జాబితా యున్నాయి. మీరు యిక్కడ చూచే పార్శ్వముఖాల పది మంది తారలు యీ జాబితాలోవారే.

సినిమాతారల పేర్లు:

సుజిత్‌కుమార్, శేషాచలం, అనిల్ చటర్జీ, అమితా, నందజీ, అశోకకుమార్, విజయలక్ష్మి, మీనాకుమారి, శశికళ, షర్మిలా టాగూర్, మధుమతి, ప్రేమ చోప్రా, ఆశా, పరిణీత్, నజీరా ఖాన్, విస్వజీత్, జయశంకర్, హర్షనాథ్, పి. శాంతన, వహీదా రెహమాన్, మాలాసిన్హా, అంజాను హేంద్రు, శశికపూర్, శాయ్‌బాబాను, పిరోజ్‌ఖాన్, ఇంద్రాణీ ముఖర్జీ, సిమి, కామినీ కౌశల్, సిమి, నాజ్, బబిత, ముంతాజ్, సోనియాసాహ్నీ, షెర్‌రహమాన్, ప్రాణ్, యం. రాజశ్రీ, కె. విజయనిర్మల, కృష్ణ, పి. వి. యం. రాజన్, వాణిశ్రీ.

ముఖ్య నియమాలు: ఎన్ని ఎంట్రీలు పంపినా, ఏ ప్రదేశాదుడూ ఒకటికంటె ఎక్కువ బహుమతులు పొందుటకు అర్హుడుకాడు. కరెక్ట్ సొల్యూషన్ పత్రికలలో ప్రకటించబడును. 18 సంవత్సరాలు వయసు దాటిన భారతీయులకు—భారత దేశంలో నివసిస్తున్నవారికే—యీ పోటీలో పాల్గొనే అర్హతగలదు.

సిగరెట్టు పొగలలో వలించే ఎంట్రీఫారాలు పూర్తి నియమాలను, నిబంధనలను తెలుపుతాయి.



ఇక్కడ కత్తిరించండి

ముగింపు తేదీ: నవంబరు 15, 1968 వరకు పొడిగించబడినది

ఈ పోటీ సిబర్స్ సిగరెట్లు వినియోగించువారిచ

ఆంధ్ర ఇంజనీరింగ్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబర్ 6— 1968 సెప్టెంబరు, అక్టోబరులలో జరిగిన ఇంజనీరింగ్ పరీక్షలలో వివిధ భాగాలలో ఉత్తీర్ణులైనవారి నెంబర్ల జాబితా ఇది :—

బి. ఇ. I (ఇంటిగ్రేటెడ్)

పూర్తిపరీక్ష ప్యాసైన వారు:— 70 71 72

థియరీ

ఇంగ్లీషు—I :—3 5 6 6—ఎ 7 66—ఎ 67 68 69 73 74 104

మేథమేటిక్స్—I :—1 3 4 5 6 6—ఎ 13 16 41 49 52 53 54 65 66—ఎ 67 68 69 73 92 103 104

మేథమెటిక్స్—ii —3 5 6—ఎ 8 10 11 14 19 24—ఎ 26 27 29 30 31 32 36 37 38 39 40 42 45 47 49 52 53 55 59 62 64 65 69 73 75 80 81 84 91 92 95 96 98 101 02 06

ఫిజిక్సు—I —1 3 4 5 6—ఎ 7 15 20 26 29 34 36 48 56 60 64 66—ఎ 67 68 74 83 84 85 94 104

కెమిస్ట్రీ—I — 3 5 6—ఎ 8 17 20 24—ఎ 26 27 28 29 30 31 34 35 41 44 45 46 48 49 51 52 58 61 62 66—ఎ 67 68 69 73 74 94

జామెట్రికల్ డ్రాయింగ్ —5 7 9 12 14 18 21 22 23 25 32 39 57 66 66—ఎ 67 68 69 73 91

ఇంజనీరింగ్ మెటీరియల్స్ అండ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్:—3 5 6 6—ఎ 7 16 17 24 41 52 66—ఎ 67 68 74 76 90 93 105

ప్రాక్టికల్స్

ఫిజిక్సు—I:—3 6 6—ఎ 7 13 33 38 43 50 66—ఎ 67 68 75 77 78 81 82 83 86 87 88 89 101

కెమిస్ట్రీ—I:—1 3 4 5 6 6—ఎ 7 66—ఎ 67 68 69 73 87 92 97 100

వర్క్‌షాప్ ప్రాక్టీసు—I:—1 3 4 5 6 6—ఎ 7 66—ఎ 67 68 69 73

బి. ఇ. III (ఇంటి) సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

థియరీ

పూర్తిపరీక్ష ప్యాసైనవారు:—లేరు.

ఎడ్వాన్స్‌డ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అండ్ డ్రాయింగ్:— 238 39 40 41 50 54 54—ఎ

మేథమెటిక్స్ v:—238 39 40 41 50 54 54—ఎ 68 69 70 71 74 90 94 96 302

మేథమెటిక్స్ vi:—238 40 41 50 54 54—ఎ 55 56 57 63 64 65 67 68 71 72 73 74 76 77 78 90 91 94 96 97 98 300 03 05 06 08 09

ఫిజిక్స్ iii :—238 39 40 41 50 54 54—ఎ 56 60 70 91 308

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ ఆఫ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ i :—238 39 40 41 50 54—ఎ 56 59 60 61 68 77 89

హైడ్రాలిక్స్:—238 39 40 41 50 54 54—ఎ 64 91 94 95 98

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్—i — 238 39 40 41 50 54 54—ఎ 55 56 57 59 63 95 96 304 06 07

సర్వేయింగ్ ii:— 238 40 41 54 58 60 89 90 94 96 304

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ:— 239 50 54—ఎ

మెకానికల్ టెక్నాలజీ:— 238 39 40 41 50 54 54— 306

ప్రాక్టికల్స్

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్:— 238 39 40 41 50 54 54—ఎ 93

హైడ్రాలిక్స్:—238 39 40 41 50 54 54—ఎ

సర్వేయింగ్—ii :—238 39 40 41 54 54—ఎ

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును:— 251 64—ఎ 82 83 84 86 92

288 299 నెంబర్ల ఫలితాలు నిలిపివేయబడినవి.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు:— 316 19 20 22 24 28 29 36 38 40 41 43 69

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar, Vijayawada-3 Editor S. Sambhu Prasad Phone Vijayawada 5667 5226.

థియరీ

ఎకనమిక్స్:— 311 13 14 21 25 30 32 34 35 37 42 44 47 57 76 77 78 81 82 84 85—ఎ

మేథమెటిక్స్—v — 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 51 76 77 81 83 85—ఎ 87 89 —ఎ 96 404

మేథమెటిక్స్—vi — 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 46 50 51 54 57 58 63 81 85—ఎ 90 91—ఎ 96 96—ఎ 402 03 04

ఫిజిక్స్—iii — 311 12 13 14 17 21 23 25 30 32 34 35 37 42 44 46 47 48 57 58 76 77 78 81 85—ఎ 404

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ — 312 23 27 37 46 49 50 53 59 76 85ఎ 86 89 91 94 401

ఫ్లూయిడ్ మెకానిక్స్ — 311 12 14 21 23 25 30 32 34 35 37 42 44 47 56 58 76 77 81 82 83 85—ఎ 88 404

మెకానికల్ టెక్నాలజీ —311 12 14 17 21 23 25 30 32 34 37 42 46 58 61 66 76 90 93 95 400

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్— 311 12 13 14 21 23 25 30 32 34 35 37 42 44 46 49 50 57 58 63 66 76 81 83 85—ఎ 86 88 91 91—ఎ 92 95 96—ఎ 97 98 99 403 04

ప్రాక్టికల్స్

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ లాబ్— 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 76 77 78 81 82 83 84 85—ఎ

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ — 311 12 14 17 25 27 30 32 34 35 42 44 45 47 52 61 65 76 77 78 81 82 83 84 85—ఎ

మెకానికల్ టెక్నాలజీ — 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 76 77 78 81 82 83 84 85—ఎ

వర్క్‌షాప్ ప్రాక్టీస్ iii— 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 55 62 64 76 77 78 81 82 83 84 85—ఎ

ఫ్లూయిడ్ మెకానిక్స్ — 311 12 13 14 17 21 23 25 27 30 32 34 35 37 42 44 76 77 78 81 82 83 84 85—ఎ 86 96 404—ఎ

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును — 326 31 33 60 67

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు — 405 08 15 43

థియరీ

ఎకనమిక్స్ — 407 09 12 13 14 20 25 26 28 45 47 51 64

మేథమెటిక్స్—v — 407 09 10 12 13 14 32 45 47 49

మేథమెటిక్స్—vi — 407 09 10 12 13 14 23 25 30 32 47 49 51 58 64 70

ఫిజిక్స్—iii — 407 09 12 13 14 19 20 34 40 45 47 57 64

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ — 409 13 20 22 23 25 26 29 32 36 38 41 47 49 50 51 52 53 55 58 61 63 64 65 66 67 68 69 70

ఫ్లూయిడ్ మెకానిక్స్ —409 10 12 13 17 18 24 25 30 32 33 34 35 37 45 47 51 55 56 57 60 66 69 71

అప్లయిడ్ థెర్మో డైనమిక్స్ i— 407 09 10 12 13 14 19 20 21 25 28 29 30 32 42 47 49 50 51 54 57 61 64 69

ఎలక్ట్రికల్ టెక్నాలజీ i—407 12 72

డిజైన్ అండ్ డ్రాయింగ్ ఆఫ్ మెషీన్ మెంబర్స్— i— 407 09 12 13 19 20 26 27 29 31 32 39 41 47 49 62 73

ప్రాక్టికల్స్:

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్— 407 09 10 12 13 14 19 20 30 45 47 49

అప్లయిడ్ థెర్మోడైనమిక్స్—i — 407 09 10 12 13 45 47 49

ఫ్లూయిడ్ మెకానిక్స్:— 407 09 10 12 13 14 45 47 49

వర్క్‌షాప్ ప్రాక్టీస్— iii — 407 09 10 12 13 14 45 47 49

మెకానికల్ ఇంజనీరింగ్ మెషీన్ ఇంజనీరింగ్ విజ్ ఏస్ ఎలెక్ట్రిక్

థియరీ

అప్లయిడ్ థెర్మోడైనమిక్స్—i :—475 7

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ—i:— 474 6

డిజైన్ అండ్ డ్రాయింగ్ ఆఫ్ మెషీన్ మెంబర్స్—i:— 476

ఈ క్రింది నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును:— 459

ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు — లేరు.

థియరీ

మేథమెటిక్స్—v — 481 మాత్రమే.

మేథమెటిక్స్—vi — 480 83 84

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ — 482 మాత్రమే.

మెకానికల్ టెక్నాలజీ — 485 మాత్రం.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ—i — 483

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును — 478 79

బి. ఇ. V (ఇంటిగ్రేటెడ్) సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు —490

థియరీ

ఇంజనీరింగ్ ఎకనమిక్స్ అండ్ ఎకౌంటెన్సీ: 491 92—ఎ 503

మేథమెటిక్స్—vii — 491 92—ఎ 94 97 99 500 03 09 16 19

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ అండ్ థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్—ii — 492—ఎ 94 96—ఎ 503 12 14

హైడ్రాలిక్స్ అండ్ హైడ్రాలిక్ మెషినరీ— 492—ఎ 96—ఎ 97 503 12 12—ఎ

ఇంజనీరింగ్ జియాలజీ — 491 92—ఎ 503

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్—ii —492—ఎ 96—ఎ 98 503 05 12 15

సర్వేయింగ్—iii — లేరు.

ఎస్టిమేటింగ్ అండ్ క్వాంటిటీ సర్వేయింగ్ — 491 92—ఎ 94 503 06 08 09 10 12 12—ఎ 13 14 17 18

ఇరిగేషన్—i, డాక్స్ అండ్ హార్బర్స్— 491 92—ఎ 503

ప్రాక్టికల్స్

హైడ్రాలిక్స్ (లాబ్) 491 92—ఎ 503

జియాలజీ (లాబ్) 491 92—ఎ 93 94 96 96—ఎ 503 12

సర్వేయింగ్—iii — 492—ఎ 503 12—ఎ

స్ట్రక్చర్స్— 491 92—ఎ 97 98 503

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును — 487 95 504 07 11

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు — 528 32 37 38

థియరీ

అకౌంటెన్సీ అండ్ బిజినెస్ ప్రాక్టీస్— 520 21 22 23 24 26 29 31—ఎ 36 46 51—ఎ 52 53 54 55

మేథమెటిక్స్—vii — 520 22 23 24 26 29 31—ఎ 36 51—ఎ 52 53 54 55 57 60 61 64 65 67 68 72 74

ఎలెక్ట్రికల్ మెషినరీ—i — 520 21 22 23 24 26 29 31—ఎ 36 42 46 47 51—ఎ 52 53 54 55 56 62 63 71

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్ i— 520 21 24 26 29 36 40 47 51—ఎ 52 54 55 57 63 67

ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్—i : 520 21 22 24 26 29 31—ఎ 36 44 45 49 51—ఎ 52 54 59 66 67 68 69 70 73

ఇంజనీరింగ్ మెటలర్జీ — 520 21 22 23 24 26 29 31—ఎ 36 47 49 51—ఎ 52 53 54 55 56 57

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ అండ్ మెటీరియల్స్—i — 520 21 22 23 26 29 31—ఎ 36 46 51—ఎ 54 55 64 67 71 72 74 75

స్ట్రైమ్ మూవర్స్ అండ్ పంప్స్— 522 26 31—ఎ 46 52 61

ప్రాక్టికల్స్

స్ట్రైమ్ మూవర్స్ అండ్ పంప్స్(లాబ్)— 520 21 22 23 24 31—ఎ 36 51—ఎ 52 53 54 55

ఎలెక్ట్రికల్ మెషినరీ— 520 22 23 24 26 29 31—ఎ 36 39 40 41 42 43 45 47 50 51 51—ఎ 52 54 58

వర్క్‌షాప్ ప్రాక్టీస్ iv— 520 21 22 23 24 26 29 31—ఎ 36 51—ఎ 52 53 54 55

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత నిలిపివేయబడును — 527 35 48

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు — 576 78

థియరీ

అకౌంటెన్సీ అండ్ బిజినెస్ ఆర్గనైజేషన్: లేరు.

మేథమెటిక్స్— vii 578—ఎ 81 89 91

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్:— 578ఎ 79 94 95 97

అప్లయిడ్ థెర్మో డైనమిక్స్ ii :— 584 96

థియరీ ఆఫ్ మెషిన్స్ i :— 578—ఎ 86 88 90 93

డిజైన్ అండ్ డ్రాయింగ్ ఆఫ్ మెషీన్ మెంబర్స్—i:— లేరు.

వర్క్‌షాప్ టెక్నాలజీ:—593 మాత్రం.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ— ii:— 578ఎ 79 80 83 90 91 92 94

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్.— 578ఎ 94

ప్రాక్టికల్స్

అప్లయిడ్ థెర్మో డైనమిక్స్—i: — లేరు

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ— ii:— 578ఎ మాత్రం.

వర్క్‌షాప్ టెక్నాలజీ:— 585 మాత్రం.

ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచి

పూర్తిపరీక్ష ప్యాసైనవారు — 600 మాత్రం

థియరీ

అకౌంటెన్సీ అండ్ బిజినెస్ ప్రాక్టీస్ — లేరు.

మేథమెటిక్స్ vii:— 601 05 06

సర్క్యూట్ అండ్ నెట్‌వర్క్స్:— 603 04 05 06 08 బి

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్—ii :— 602 05 06

వైర్ కమ్యూనికేషన్—i :— 607 మాత్రం

వైర్ కమ్యూనికేషన్ii— 606 మాత్రం.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ— ii :— 603 06 08

ప్రాక్టికల్స్ :

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్—ii :— లేరు.

వైర్ కమ్యూనికేషన్ అండ్ ఎకస్టిట్స్: లేరు.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ—i :— లేరు.

ఈ దిగువ నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును:—608—ఎ

బి. ఇ. V (ఇంటిగ్రేటెడ్) సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచి

ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ :— లేరు.

ఫస్ట్‌క్లాస్ : 610

సెకండ్ క్లాస్ : 609 13 15

థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్— iii—616

సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్ ఇంజనీరింగ్ : 614

(ఎ) స్ట్రక్చరల్ఇంజనీరింగ్— iii (థియరీ) 614

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :— 612 612 ఎ.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్టింక్షన్ : లేరు

ఫస్ట్‌క్లాస్ : 624 32ఎ 36 37

సెకండ్ క్లాస్ : 619 22 25 29 32 34 35 38 39 40 41 44 45 47 48 49 50 51 52 53 54 55 57 58 59.

థియరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్ : 618 21 26 30 31 33

ఎలెక్ట్రికల్ మెజర్‌మెంట్స్: 618 26 31 33

ఎలెక్ట్రికల్ పవర్ స్టేషన్స్ : 618 21 26 30 31 33

అప్లయిడ్ ఎలెక్ట్రానిక్స్—II : 618 21 26 31

ఎలెక్ట్రికల్ మెషినరీ—ii :— 618 21 26 30 31 33

ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ – ii : 626 31 33

జనరేషన్ అండ్ యుటిలైజేషన్ : 618 21 26 30 31 33

ఎలెక్ట్రికల్ డిజైన్స్, డ్రాయింగ్ అండ్ మెటీరియల్స్—II : 621 26 33.

ప్రాక్టికల్స్

ఎలెక్ట్రికల్ మెషినరీ : 618 21 30 31 33

ప్రాజెక్ట్ అండ్ వివా—వోస్ : 621 26 30 31 33

ఈ దిగువ నెంబర్ల ఫలితాలు తరువాత ప్రకటింపబడును : 623 27 28

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

ఫస్ట్ క్లాస్ విత్ డిస్టింక్షన్ : లేరు.

ఫస్ట్ క్లాస్ : 663 74 75

సెకండ్ క్లాస్ : 660 61 64 65 66 67 68 69 73 76

థియరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్ : 672

హైడ్రాలిక్ మెషినరీ అండ్ సిస్టమ్స్ : 672

థియరీ ఆఫ్ మెషిన్స్ —II: 672

మెటలర్జీ:— 672 675ఎ

పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్ :— 672 675ఎ

మెటలర్జీ అండ్ మెషిన్ టూల్స్:675—ఎ

ఆటోమొబైల్ ఇంజనీరింగ్:— 672 675ఎ

హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ : 672

ప్రాక్టికల్స్

హైడ్రాలిక్స్ మెషినరీ అండ్ సిస్టమ్స్ : 672 675ఎ

మెటలర్జీ అండ్ మెషిన్ టూల్స్ :672

డిజైన్ ప్రాజెక్టు వివా—వోస్: 672

ఈ దిగువ నెంబరు ఫలితం తరువాత ప్రకటింపబడును : 670

మెరైన్ ఇంజనీరింగ్ యూజ్ విత్ ఎలెక్ట్రిక్

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్ట్రింక్షన్ : లేరు.

ఫస్ట్ క్లాస్ : లేరు.

సెకండ్ క్లాస్ : 677.

ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ బ్రాంచి.

ఫస్ట్‌క్లాస్ విత్ డిస్టింక్షన్ లేరు.

ఫస్ట్‌క్లాస్ : లేరు.

సెకండ్ క్లాస్ : 680 84 85 86 8

681 నెంబరు "రేడియో ఇంజనీరింగ్", "సర్వో మెకానిజమ్స్ అండ్ కంప్యూటర్స్" మినహా తక్కిన అన్ని సబ్జెక్ట్సులోను ఉత్తీర్ణులైనవారు 683 నెంబరు "ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్—II" "ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్" మినహా తక్కిన అన్నిటిలో ఉత్తీర్ణులైనారు. 679 682 687 689 నెంబర్ ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

బి.ఇ. (ఒ.ఆర్.) న్యూ రెగ్యులేషన్స్ సివిల్ ఇంజనీరింగ్

సెకెండ్ క్లాస్ : 279, 501.

సైన్స్ పట్టభద్రులకు మూడేళ్ళ కోర్సు

I/III సివిల్:—ఇంజనీరింగ్:

పూర్తి పరీక్షలో కృతార్థులు : లేరు

థియరీ

గణితం—1 లో కృతార్థులు : 696 702

గణితం—2 లో కృతార్థులు : 694 695 707

ఎలిమెంట్స్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ : 690 691 693 695 697 698 700 703 704 705 706

బిల్డింగ్ డ్రాయింగ్‌లో కృతార్థులు: 690 699

జామెట్రికల్ డ్రాయింగ్‌లో కృతార్థులు : 690 692 701 708

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో కృతార్థులు: 710 711 714

థియరీ

గణితం—1 లో కృతార్థులు : 709 718 719

గణితం—2 లో కృతార్థులు : 709 713 719 724 727 728 729

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, గ్రాఫిక్ స్టాటిక్స్‌లో కృతార్థులు : 709 713 725

ఫ్లూయిడ్ మెకానిక్స్‌లో కృతార్థులు : 709 713 719 722 723 725

జామెట్రికల్ డ్రాయింగ్‌లో కృతార్థులు : 709 713 717 720 728

ఇంజనీరింగ్ మెటీరియల్స్‌లో కృతార్థులు : 709 716 718 719 728

మెకానికల్ టెక్నాలజీ—1 లో కృతార్థులు: 709 మాత్రమే.

ఇంజనీరింగ్ మెటలర్జీలో కృతార్థులు : 713 మాత్రమే.

ఎలెక్ట్రికల్ సర్క్యూట్స్, నెట్ వర్క్స్‌లో కృతార్థులు : 709 715 719 721 723 724 725 726 727 728

ప్రాక్టికల్స్

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్‌లో కృతార్థులు : 709 713

ఫ్లూయిడు మెకానిక్స్‌లో కృతార్థులు : 709 713

వర్క్‌షాపులో కృతార్థులు : 709 713

(మిగతా 3 ఎ పేజీలో

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది వూళ్ళలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

వూరు		జిల్లా
నందివెలుగు	—	గుంటూరు
క్రోసూరు	—	,,
పాన్నేకల్లు	—	,,

మేనేజరు ఆంధ్రపత్రిక.

హైదరాబాద్ టెలిఫోన్స్

30, 31, 32, 39, 46, 47, 48, 51, 52, 53, 73, 74 మరియు 75 నెంబర్లుతో ప్రారంభమగు టెలిఫోన్ బిల్లులు అందుకు సంబంధించిన వారి కందరకు పంపబడినవి. ఈ బిల్లులు అందకున్న యెడల 45678 టెలిఫోన్ నెంబరుకు పిలిచి, పై బిల్లులకు డూప్లికేటు కాపీలు పొందగోరడమైనది. ఈ బిల్లుల తాలూకు మొత్తములు ఈ నెల 15 వ తేదీలోగా చెల్లించవలసియున్నది.

కాబట్టి అనవసరమైన యిబ్బందికి లోనుగాకుండా ఈ డబ్బును వెంటనే చెల్లించకోరడమైనది.

మేము మీకు సక్రమముగా సేవ చేయుటకు దయచేసి సహాయపడండి.

డిస్ట్రిక్టు మేనేజరు, టెలిఫోన్స్, హైదరాబాద్—33

మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది

లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ

ఈ టీలో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయకలుగుదురు. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి, అతిథులకుకూడా యివ్వండి. మీరు తప్పక సంతోషంతో వికసిస్తారు. అవును-మీ ఆనందభరితులైన అతిథులుకూడా. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో నిజంగా అద్వితీయమైనది.

LIPTON లిప్టన్స్ అంటే మంచి టీ



2 వ. వారం

జయశ్రీ లక్ష్మీ పిక్చర్స్

చెల్లెలికోసం

నిర్మాతలు సుందర్‌లాల్ నహతా - డూండీ

దర్శకత్వం: యమ్.మల్లికార్జునరావు